News Daily
ఎడిటర్ :
B. ఉపేందర్
cknews7484@gmail.com
Visit in :
www.cknewstv.in

# CK NEWS
చంద్రకాంత్
తెలుగు దినపత్రిక

Website
cknewstv.in

సంపుటి : 05 | సంచిక :150 | ఖమ్మం | బుధవారం, జూలై 8, 2026 | CK NEWS | పేజీలు : 08

Hyderabad, Karimnagar, Khammam, Nalgonda, Nizamabad, Warangal, Mahabubnagar. Rangareddy, Medak, Adilabad


# చర్చకు సిద్ధమా?

## కాళేశ్వరంపై అసెంబ్లీలో ప్రత్యేక చర్చ

కేసీఆర్ సరేనంటే.. ఎంత సమయమైనా కేటాయిస్తాం

కేసీఆర్ వాదన సరైనదయితే ..ప్రాజెక్ట్ నిర్వహణ అప్పగిస్తాం

కాళేశ్వరం కమిషన్ల ప్రాజెక్ట్ అన్న సీఎం రేవంత్ రెడ్డి

నిపుణుల సలహాలు పక్కన పెట్టడంతోనే సమస్యలు

కేటీఆర్, హరీష్ రావులు ఆర్థిక ఉగ్రవాదులని విమర్శలు

పవర్ పాయింట్ ప్రజెంటేషన్‌లో సిఎం రేవంత్ విమర్శలు

మేడిగడ్డను పట్టించుకోకపోవడం వల్ల 2023లో కాళేశ్వరం పిల్లర్లు కూలాయని సీఎం వెల్లడించారు. బ్యారేజీల నిర్మాణానికి ముందు భూమిలో పరీక్షలు చేయలేదన్నారు. ఒక బ్యారేజీ నుంచి ఎత్తిపోస్తే మూడు బ్యారేజీలవి వరుసగా ఎత్తాలన్నారు. ఇసుక మేటలపై నిర్మించడం వల్ల నిల్వ చేసిన నీటి ఒత్తిడికి బ్యారేజీ కుంగిందని వెల్లడించారు. నాలుగు పిల్లర్లు కుంగిపోతే ఏమవుతుందని కేసీఆర్ అంటున్నారని తెలిపారు. గోదావరి జలాల ఎత్తిపోతలకు మేడిగడ్డ బ్యారేజీ వెన్నుపూస లాంటిదని ప్రస్తావించారు. వెన్నుపూస దెబ్బతింటే చేసేదేమీ ఉండదని సీఎం అన్నారు. నీళ్లు అలా వస్తే ఇలా పోతాయన్నారు. 80 వేల పుస్తకాలు చదివిన మేధావి మూడేళ్లలో కట్టిన కాళేశ్వరం కూలిందని విమర్శించారు.



కాళేశ్వరం ప్రాజెక్టు విషయంలో గత బీఆర్ఎస్ ప్రభుత్వం, మాజీ సీఎం కేసీఆర్‌పై తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నిప్పులు చెరిగారు. కాళేశ్వరం ప్రాజెక్టుపై మాజీ సీఎం కేసీఆర్‌కు ఓపెన్ ఛాలెంజ్ విసిరారు. కేసీఆర్ ఎప్పుడు లెటర్ రాస్తే.. అప్పుడే అసెంబ్లీ సమావేశాలు ఏర్పాటు చేయడానికి తాము సిద్ధంగా ఉన్నామని ప్రకటించారు. కాళేశ్వరంపై అసెంబ్లీలో ప్రత్యేక చర్చ పెడదామని, ప్రతిపక్ష నేతగా కేసీఆర్ ఎంత సమయం మాట్లాడాలనుకుంటే అంత సమయం ఇస్తామని స్పష్టం చేశారు. ఒకవేళ కేసీఆర్ వాదనలో బలముందని రుజువైతే.. రాబోయే మూడేళ్ల పాటు కాళేశ్వరం ప్రాజెక్టు రిపేర్ల బాధ్యతను, మేజర్ కాంట్రాక్ట్‌ను కేసీఆర్‌కే అప్పగిస్తామని.. ఆయన ఇష్టం వచ్చిన వాళ్లకు ఆ కాంట్రాక్ట్ ఇచ్చుకోవచ్చంటూ సంచలన సవాల్ చేశారు. బీఆర్ఎస్ అగ్రనేతలు కేసీఆర్, హరీష్ రావు, కేటీఆర్‌లను 'ఆర్థిక ఉగ్రవాదులుగా రేవంత్ రెడ్డి అభివర్ణించారు. కేసీఆర్ కట్టిన ఇతర ప్రాజెక్టులను, ప్రజాభవన్, సెక్రటేరియట్లను తాము వాడుతున్నామని.. కానీ, కాళేశ్వరం విషయంలో గత ప్రభుత్వం ఏమీ చేయకపోవడం వల్లే అది నిరూపయోగంగా మారిందని మండిపడ్డారు. ప్రస్తుతానికి బ్యారేజీల్లో నీళ్లు నింపి ఎత్తిపోయాలని ఏ ఎక్స్‌పర్ట్స్ కమిటీ కూడా చెప్పలేదని రేవంత్ గుర్తుచేశారు. ఒకవేళ

వివరాలు 2లో..



### ప్రజలకు మెరుగైన సేవలను

# అందించడమే లక్ష్యం

- రాష్ట్రంలో డిజిటల్ గవర్నెన్స్ దిశగా అడుగులు
- పరిపాలన వ్యవస్థను పూర్తి స్థాయిలో డిజిటలైజేషన్
- సంక్షేమ పథకాలు నేరుగా లబ్ధిదారులకు చేరేందుకు ఉపయుక్తం
- కాంట్రాక్ట్, ఔట్ సోర్సింగ్ ఉద్యోగులకు ఆన్‌లైన్‌లోనే జీతాలు
- ఉన్నతస్థాయి సమీక్షలో సీఎం రేవంత్ ఆదేశాలు

పరిపాలనలో మరింత పారదర్శకతకు డిజిటల్ గవర్నెన్స్ దిశగా చర్యలు చేపట్టాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అధికారులకు సూచించారు. ఇందుకు సంబంధించి ప్రణాళికలు సిద్ధం చేయడంతో పాటు అవసరమైన చట్టాలను రూపొందించాలని ఆదేశించారు. మంగళవారం ఎంసీఆర్ హెచ్ఆర్డీలోని బోధి పెవిలియన్ లో కాంట్రాక్టు, ఔట్ సోర్సింగ్ ఉద్యోగుల సమస్యలపై సీఎం రేవంత్ రెడ్డి సమీక్ష నిర్వహించారు. ప్రజలకు మెరుగైన సేవలను అందించడంతో పాటు సంక్షేమ పథకాలు నేరుగా లబ్ధిదారులకు చేర్చేందుకు డిజిటల్ గవర్నెన్స్ ఉపయోగపడుతుందని అభిప్రాయపడ్డారు. ప్రభుత్వ ఉద్యోగులతో పాటు కాంట్రాక్టు, ఔట్ సోర్సింగ్ ఉద్యోగులకు ఒకటో తారీఖున జీతాలు అందించేందుకు వివరాలను పూర్తిగా డిజిటలైజ్ చేయాలని అధికారులకు సూచించారు. రాష్ట్రంలో పరిపాలన వ్యవస్థను పూర్తి స్థాయిలో డిజిటలైజ్ చేస్తూ 'డిజిటల్ గవర్నెన్స్' దిశగా చట్టాలను రూపొందించాలని అధికారులను ఆదేశించారు. ప్రజలకు మెరుగైన సేవలు అందించడంతో పాటు సంక్షేమ పథకాలను నేరుగా లబ్ధిదారులకు చేర్చేందుకు ఈ విధానం

వివరాలు 2లో..

## తెలంగాణ అభివృద్ధిలో మహిళలు, పిల్లలదే కీలక పాత్ర

మహిళల ఆర్థికాభివృద్ధి లక్ష్యంగా ప్రభుత్వం పని

గర్భిణీల నుంచి పిల్లలకు 6 ఏళ్లు వచ్చే వరకు పౌష్టికాహారం

నాచారంలో బాలామృతం ప్లాంట్ ప్రారంభంలో సీఎం రేవంత్

తెలంగాణ సమాజ అభివృద్ధిలో మహిళలు, పిల్లల పాత్రే అత్యంత కీలకమని సీఎం రేవంత్ రెడ్డి స్పష్టం చేశారు. మహిళల ఆర్థికాభివృద్ధి లక్ష్యంగా ప్రభుత్వం పనిచేస్తోందని అన్నారు. నాచారంలో 20 ఎకరాల విస్తీర్ణంలో నిర్మించిన

వివరాలు 2లో..



## ప్రధాని మోడీకి అరుదైన గౌరవం

### ఇండోనేషియా అత్యున్నత పురస్కారం

భారత ప్రధాని నరేంద్ర మోదీకి అంతర్జాతీయ వేదికపై మరో అరుదైన గౌరవం దక్కింది. ఇండోనేసియా దేశం తమ అత్యున్నత పౌర పురస్కారమైన 'బింటాంగ్ ఆదిపూర్ణ రిపబ్లిక్ ఆఫ్ ఇండోనేసియా'అవార్డును ప్రధాని మోదీకి ప్రకటించింది. ఇరు దేశాల మధ్య దౌత్య, ఆర్థిక, ద్వైపాక్షిక సంబంధాలను

వివరాలు 2లో..

### సింగరేణికి తాడిచర్ల-2

# బొగ్గు గనులు

### 182 మి.టన్నుల బొగ్గు ఉత్పత్తికి అవకాశం

సింగరేణికి రూ.75 వేల కోట్ల ఆదాయం

కేంద్ర సహాయక మంత్రి కిషన్‌రెడ్డి వెల్లడి

తాడిచర్ల-2 బొగ్గు గనుల్ని సింగరేణికి ఇవ్వడానికి ప్రధాని మోదీ అంగీకరించినట్లు కేంద్రమంత్రి కిషన్‌రెడ్డి వెల్లడించారు. ఆ బొగ్గు గనులకు సంబంధించి ఈ రోజే తాను సంతకం చేసినట్లు చెప్పారు. తాడిచర్ల-2లో 182 మి.టన్నుల బొగ్గు ఉత్పత్తికి అవకాశముందన్నారు. మరో 40-50 ఏళ్లపాటు బొగ్గు ఉత్పత్తి చేయొచ్చన్నారు. 'ఇతర రాష్ట్రాల్లో సింగరేణి సంస్థ బొగ్గు వేలంలో పాల్గొనేలా చేస్తున్నాం. నైని కోల్ బ్లాక్‌లో 340 మిలియన్ టన్నుల బొగ్గు నిల్వలు ఉన్నాయి. ఇవి దాదాపు 30-35 ఏళ్లు సరిపోతాయి. నైని కోల్ బ్లాక్‌లో ఏటా 10 మిలియన్ టన్నుల బొగ్గు ఉత్పత్తి కోసం సింగరేణికి అవకాశం కల్పించాం. బొగ్గు ఉత్పత్తితో సింగరేణికి రూ.75 వేల కోట్ల రెవెన్యూ వచ్చే అవకాశం ఉంది. తాడిచర్ల -2 బొగ్గుగనులను సింగరేణికి ఇవ్వాలని గతంలో చాలా మంది సీఎంలు లేఖలు రాసినా ప్రయోజనం లేకపోయింది. తన వంతుగా సింగరేణికి అన్ని రకాలుగా అండగా ఉంటున్నా' అని కిషన్‌రెడ్డి

వివరాలు 2లో..



### కడియంపై క్రమశిక్షణ చర్య

# తీసుకోవాల్సిందే

నాకు తెలియకుండా ఎలా సమీక్షలు చేపడతారు

మంత్రిగా తన శాఖలో జోక్యం చేసుకోవడం ఏమిటి

సీఎం రేవంత్‌కు లేఖ రాసిన మంత్రి కొండా సురేఖ

స్టేషన్ ఘన్‌పూర్ కాంగ్రెస్ ఎమ్మెల్యే కడియం శ్రీహరి తీరుపై దేవాదాయ శాఖ మంత్రి కొండా సురేఖ తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేస్తూ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి లేఖ రాశారు. దేవాదాయ శాఖ మంత్రిగా ఉన్న నన్ను , నా కార్యాలయాన్ని పూర్తిగా విస్మరించి, ఎలాంటి ముందస్తు సమాచారం ఇవ్వకుండా

వివరాలు 2లో..



## రాజ్యాధికారంతోనే విశ్వకర్మల మనుగడ

రాష్ట్ర జనాభాలో నాలుగైదు శాతం ఉన్నా విస్మరిస్తారా..?

మండలిలో ప్రతిపక్ష నేత మధుసూదన్ చారి ధ్వజం

రౌండ్ టేబుల్ సమావేశంలో 6 తీర్మానాలు ఆమోదం




విశ్వబ్రాహ్మణులు ఒక శక్తిగా ఎదగాలని, రాజ్యాధికారంలో వాటా చేజిక్కించుకోవాలని శాసనమండలిలో ప్రతిపక్ష నేత, ఎమ్మెల్సీ సిరికొండ మధుసూదనా చారి పిలుపునిచ్చారు. రాజ్యాధికారంతోనే ఏ కులానికైనా గుర్తింపు, మనుగడ ఉంటాయన్నారు. ఐదు వృత్తులను వేర్వేరు కులాలుగా చూపెట్టి... విశ్వకర్మ జాతి జనాభాను తక్కువ చేసి చూపెట్టడం అత్యంత దారుణమని ఆగ్రహం వ్యక్తం

వివరాలు 2లో..

# 38మందికి ఉరి

### గుజరాత్ హైకోర్టు సంచలన తీర్పు

2008 వరుస బాంబు పేలుళ్ల కేసులో 38మందికి ఉరి

మరో 11 మందికి యావజ్జీవ కారాగార శిక్ష విధింపు

ప్రత్యేక కోర్టు తీర్పును సమర్థించిన హైకోర్టు



దేశాన్ని ఉలిక్కిపడేలా చేసిన 2008 అహ్మదాబాద్ వరుస బాంబు పేలుళ్ల కేసులో గుజరాత్ హైకోర్టు కీలక తీర్పు వెలువరించింది. ప్రత్యేక కోర్టు 2022లో విధించిన శిక్షలను సమర్థిస్తూ 38 మంది దోషులకు ఉరిశిక్షను, మరో 11 మందికి యావజ్జీవ కారాగార శిక్షను హైకోర్టు మంగళవారం ఖరారు చేసింది. ఈ కేసులో దాఖలైన అప్పీళ్లపై సుదీర్ఘ విచారణ అనంతరం న్యాయస్థానం ఈ తీర్పును వెలువరించింది. 2008, జులై 26న

వివరాలు 2లో..

### ప్రజలకు మెరుగైన సేవలందించడమే

# ప్రభుత్వ లక్ష్యం

రూ.360 కోట్లతో రెవెన్యూ శాశ్వత భవనాలు

10 ఆర్డీవో,107 తహశీల్దార్, 53 సబ్ రిజిస్ట్రార్ భవనాల నిర్మాణం

## రెవెన్యూ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి

రాష్ట్రంలో రెవెన్యూ పరిపాలనను మరింత బలోపేతం చేయడంతో పాటు ప్రజలకు ఆధునిక, గౌరవప్రదమైన సేవలు అందించాలనే లక్ష్యంతో దశలవారీగా తహసీల్దార్, ఆర్డీవో, సబ్ రిజిస్ట్రార్ కార్యాలయాలకు శాశ్వత భవనాల నిర్మాణాన్ని ప్రభుత్వం వేగవంతం చేస్తోందని రాష్ట్ర రెవెన్యూ, హౌసింగ్, సమాచార / పౌరసంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి తెలిపారు.

వివరాలు 2లో..

## జనాభా పెరిగితే తట్టుకోగలమా ?

ఎన్నికల ముందు నేతలు ఇచ్చే హామీలన్నీ ఓట్ల కోసం అని ప్రజలు గుర్తించనంత వరకు ప్రజాస్వామ్యం అపహాస్యం అవుతూనే ఉంటుంది. అధికారంలోకి వచ్చాక సొంత ఎజెండాతో సాగుతారు. ఓట్ల కోసం తప్ప ప్రజలపై లేదా రాష్ట్రం, దేశంపై ప్రేమతో ఏ రాజకీయ నాయకుడు పనిచేయరని గుర్తించాలి. ఎపిలో చంద్రబాబు జనాభా విషయంలో చేస్తున్న విన్యాసం ఇదే. కేవలం మైనార్టీ ఓట్లను గంపగుత్తగా లాగేసేం దుకు అధికా జనాభా కావాలి, పిల్లను కనండి, డబ్బులు ఇస్తాను అంటున్నారు. ముగ్గురు అంతకన్నా ఎక్కువ ఉన్నవారికి తక్షణం 5వేల సాయం ప్రకటించారు. మరి లోకేశ్ ఒక్క పిల్లాడితోనే ఎందుకు సరిపుచ్చాడు. ఆయనకు ఈ నియమం వర్తించదా? చంద్రబాబు ఇంట్లోనే ఈ పద్దతి లేనప్పుడు రాష్ట్రానికి ఎందుకు అంటగట్టాలన్నది ప్రజలు ఆలోచన చేయాలి. ఇందులో ఏదో మతలబు లేకుండా చంద్రబాబు ప్రకటించరని గుర్తించాలి. ఇకపోతే ఎపిలో అనేక సమస్యలు ఉన్నాయి. ముఖ్యంగా శాంతి భద్రతలు క్షీణిస్తున్నాయి. సాయికృష్ణ అనే వ్యక్తిని పోలీసులు తీసుకుని వెళ్లి మాయం చేస్తే అతీగతీ లేదు. ఓ చిన్నారి తప్పిపోతే దిక్కులేదు. రేప్‌లు జరుగుంతుంటే అడిగేవారు లేరు. కేవలం అమరావతి ఒక్కటే ఇప్పుడు లక్ష్యంగా బాబు పాలన సాగిస్తున్నాడు. ఇప్పటికే 33 వేల ఎకరాలు సేకరించినా ఇంకా భూమి కావాలంటూ రైతులను వేధిస్తున్నారు. భూములు ఇచ్చిన వారికి సక్రమంగా ప్లాట్లు ఇచ్చి వారిని సంతోషంగా ఉంచడం లేదు. కేవలం రియల్ వ్యాపారం లక్ష్యంగా బాబు పాలన సాగుతోందని వైసిపి ఆరోపణలు చేస్తోంది. ప్రశ్నించిన వారిని వేధింపులకు గురిచేస్తున్నారని జగన్ విమర్శలు చేస్తున్నారు. ఎన్నికల ముందు ఇచ్చిన హామీలను మరచిన పాలకులు అధికారంలోకి రాగానే తమ సొంత ఎజెండా అమలు చేస్తుంటారు. ఇలా ఎన్నికల సమయంలో ప్రజల ముందు ఎన్నో హామీలు ఇస్తారు. ఉద్యోగాలు, అభివృద్ధి, సంక్షేమం, మౌలిక సదుపాయాలు, అవినీతి నిర్మూలన వంటి అంశాలపై గొప్ప గొప్ప ప్రకటనలు చేస్తారు. కానీ ఎన్నికలు ముగిసిన తర్వాత వాటిలో చాలా హామీలు మరుగున పడిపోతాయి. అవినీతి అన్నది కేవలం ఉద్యోగులకే పరిమితం అయ్యింది. వారు లంచం తీసుకుంటే పట్టేస్తున్నారు. అలా పట్టుకుంటున్న వారి సంఖ్య ఒక్కశాతం కూడా ఉండదేమో. లంచం లేనిదే పని జరగడం లేదు. లంచాల కోసమే ఉద్యోగాలు ఇచ్చారేమో అనుకోవాలి. ఇకపోతే ఇప్పటికే దేశం అధిక జనాభాతో సతమతం అవుతోంది. ఉన్న జనాభాకు సరిపడా తిండిపెట్టలేక పోతున్నాం. కనీస వసతులు కల్పించలేకపోతున్నాం. విద్య,వైద్యం అందించలేకపోతున్నాం. దేశం అభివృద్ధి చెందాలంటే కనీస వసతులు కలగాలి. పాలకులు ప్రజలకు ఇచ్చిన హామీలను నెరవేర్చాలి. ప్రజలు కూడా తమ హక్కులతో పాటు బాధ్యతలను విస్మరించకూడదు. ఒకవైపు జవాబుదారీ పాలన, మరోవైపు బాధ్యతగల పౌరసమాజం ఉంటేనే నిజమైన ప్రగతి సాధ్యమవుతుంది. మనం ఇష్టం వచ్చినట్లు ప్రవర్తిస్తే, పాలిస్తే నష్టపోయేది రాష్ట్రమే. నష్టం జరిగేది ప్రజలకే తప్ప పాలకులకు కాదు. భారతదేశం ప్రపంచంలో అత్యధిక జనాభా కలిగిన దేశంగా ఎదిగింది. 145 కోట్ల జనాభాతో సతమతమవుతోంది. యువశక్తి, సహజ వనరులు, మేథో సంపత్తి, సాంకేతిక నైపుణ్యం వంటి అనేక బలాలు మనకు ఉన్నా, అడుక్కు తిన్నట్లుగా ప్రజల జీవితాలు సాగుతున్నాయి. విద్య, ఆరోగ్యం, పారిశుద్ధం, పర్యావరణం వంటి విషయాల్లో వెనకబడి ఉన్నాం. అవినీతి ఊడలు దిగుతోంది. దీనికి కారణం కేవలం పాలకుల వైఫల్యమే కాదు, ప్రజల నిర్లక్ష్యం కూడా ఓ కారణంగా చూడాలి. మనకెందుకులే అనుకుంటే ఇలాగే సాగదీస్తారు. దేశాభివృద్ధి అంటే కేవలం ప్రభుత్వ పథకాలు, భారీ ప్రాజెక్టులు మాత్రమే కాదు. ప్రతి పౌరుడి బాధ్యతా యుతమైన పాత్ర పోషించాలి. ప్రజాస్వామ్య దేశంలో పౌరస్పృహ లేకపోతే పాలకులు మనలను ఏమారుస్తారని గుర్తించాలి. ప్రజల సమస్యల కంటే రాజకీయ ప్రయోజనాలు, అధికారం నిలబెట్టుకోవడమే లక్ష్యంగా పాలన సాగిస్తున్న తీరును చూస్తున్నాం. అన్ని రాష్ట్రాల్లోనూ ఇదే తరహా పాలన సాగుతోంది. ఆదాయాలను మించి ఖర్చు చేస్తున్నారు. రాజకీయ నేతల జీత భత్యాలు తడిసి మోపెడు అవుతున్నాయి. సంపాదనే ధ్యేయంగా కొందరి పాలకుల ప్రధాన లక్ష్యంగా మారుతోంది. ప్రజాస్వామ్యంలో అధికారాన్ని ప్రజలే ఇస్తారు. కాబట్టి ప్రజల సంక్షేమం కోసం పనిచేయడం పాలకుల విధి. ప్రభుత్వాలు పారదర్శకంగా వ్యవహరించాలి. ప్రజా ధనాన్ని దుర్వినియోగం చేయరాదు. కానీ నిత్యం జరుగుతున్నది దుర్వినియోగం తప్ప మరోటి కాదు. ప్రజల సమస్యలను వినడం, తెలుసుకోవడం, అభివృద్ధి ఫలాలు అందరికీ చేరేలా చూడడం అన్నది జరగడం లేదు. పాలనలో జవాబుదారీతనం లేకుండా పోతోంది. ఎన్నికల రోజున బలవంతంగా ఓటు వేసి ఐదేళ్లు మౌనంగా ఉండటం ప్రజాస్వామ్య స్ఫూర్తికి విరుద్ధం. ఇది మన కర్తవ్యాన్ని విస్మరించయడమే అవుతుంది. ప్రజా సమస్యలపై ప్రశ్నించడం, ప్రభుత్వ పనితీరును పరి శీలించడం, తప్పులను ఎత్తి చూపడం, మంచి కార్యక్రమాలను ప్రోత్సహించడం ప్రతి పౌరుడు బాధ్యతగా గుర్తించాలి. అధిక జనాభాతో సతమతం అవుతున్న మనం కనీస సౌకర్యలు లేనప్పుడు జనాభాను పెంచాలన్న పిలుపును వ్యతిరేకించాలి. ఉన్న పౌరులకు ఎలాంటి సౌకర్యాలు ఇస్తున్నారో అడగాలి. గర్భిణీలకు కనీస డెలివరీ సరిపడా ఆస్పత్రులు, వసతులు లేవన్న విషయం పాలకులకు గుర్తు చేయాలి. జనాభా పెరుగుదల అనర్థ హేతవు తప్ప అభివృద్ధి కాదని గుర్తిస్తే మంచిది.

# సింగరేణికి తాడిచర్ల-2 బొగ్గు గనులు

మొదటిపేజీ తరువాయి..

తెలిపారు. దేశాభివృద్ధి విషయంలో సహకార సమాఖ్య విధానంతో అన్ని రాష్ట్రాలు కలిసి ముందుకెళ్లాల్సిన అవసరం ఉందని కిషన్ రెడ్డి అన్నారు. మంగళవారం మీడియాతో మాట్లాడుతూ.. తెలంగాణ సింగరేణి కోల్ కాలరీస్ లిమిటెడ్ అభివృద్ధి విషయంలో కేంద్ర ప్రభుత్వం గత 12 ఏళ్లుగా అన్ని రకాలుగా సహాయ సహకారాలు అందిస్తోందని తెలిపారు. 39 వర్కింగ్ మైన్స్‌లో 21 అండర్ గ్రౌండ్ మైన్స్, 18 ఓపెన్ కాస్ట్ మైన్స్ ఉన్నాయని.. సుమారు 6 నుంచి 8 జిల్లాల్లో సింగరేణి బొగ్గు గనులు విస్తరించి ఉన్నాయని అన్నారు. లక్షలాది ప్రజల గుండెచప్పుడు సింగరేణి అని వెల్లడించారు. సింగరేణికి సంబంధించిన మేజర్ మైనింగ్ ప్రాజెక్టుల ఎన్విరాన్మెంటల్, ఫారెస్ట్ క్లియరెన్స్‌లను వేగవంతం చేయడంలో కేంద్ర ప్రభుత్వం సహకారం అందిస్తోందని కిషన్ రెడ్డి తెలిపారు. తెలంగాణ ఉద్యమంలోనూ సింగరేణి కార్మికులు భాగస్వాము లయ్యారని తెలిపారు.



కార్మికుల ధైర్యాన్ని తెలంగాణ ప్రజలు ఎన్నటికీ మరిచిపోరన్నారు. ఒడిశాలో నైనీ కోల్ బ్లాక్ సింగరేణికి వచ్చేలా కృషి చేసినట్లు తెలిపారు. సింగరేణి పురోగతికి తన వంతు సహకారం అందిస్తున్నట్లు చెప్పారు. తెలంగాణతో పాటుగా ఇతర రాష్ట్రాల్లో జరిగే బొగ్గు గనుల వేలంలో పాల్గొనేలా సింగరేణి ప్రయత్నాలు చేస్తోందని తెలిపారు. నైనీ కోల్ బ్లాక్‌లో సుమారు 340 మిలియన్ టన్నుల బొగ్గు రిజర్వ్ ఉన్నాయన్నారు. 30 నుంచి 35 సంవత్సరాలకు సరిపోయే బొగ్గు ఉందని తెలిపారు. ఏటా 10 మిలియన్ టన్నుల బొగ్గు ఉత్పత్తి చేసే అవకాశం సింగరేణికి లభించిందని.. దీని వల్ల సింగరేణికి సుమారు రూ.75 వేల కోట్ల రెవెన్యూ వచ్చే అవకాశం ఉందన్నారు. సింగరేణికి తాడిచర్ల-2 బొగ్గు గనులు కేటాయించామని కిషన్ రెడ్డి తెలిపారు. తాడిచర్ల-2 బొగ్గు గనులపై తుది నిర్ణయం తీసుకున్నామన్నారు. దాదాపు 182 మిలియన్ టన్నుల బొగ్గు రిజర్వ్ ఉన్న ఈ బ్లాక్ ద్వారా.. ఏటా 6 మిలియన్ టన్నుల బొగ్గు ఉత్పత్తి జరుగుతుందన్నారు. దాదాపు 40 నుంచి 50 ఏళ్ల పాటు ఈ గని నుంచి బొగ్గు ఉత్పత్తి జరుగుతుందని చెప్పుకొచ్చారు. దీని ద్వారా మొత్తంగా రూ.64,000 కోట్లకు పైగా రెవెన్యూ వచ్చే అవకాశం ఉందని తెలిపారు. నేరుగా సింగరేణికి ఈ గని ఇవ్వడం ద్వారా ఆక్షన్ ప్రీమియం చెల్లింపు లేని కారణంగా ఆ సంస్థకు కనీసం రూ.2,550 కోట్లు మిగులుతుందన్నారు. తెలంగాణ ప్రభుత్వానికి రాయల్టీ సహా వివిధ మార్గాల్లో దాదాపు రూ.16 వేల కోట్ల వరకు ఆదాయం సమకూరుతుందని కిషన్ రెడ్డి పేర్కొన్నారు.

# చర్చకు సిద్ధమా?

మొదటిపేజీ తరువాయి..

బలవంతంగా నీళ్లు నింపితే బ్యారేజీలు పూర్తిగా కూలిపోతాయని, భద్రాచలం నగరం మునిగిపోయే ప్రమాదం ఉందని హెచ్చరించారు. కాళేశ్వరం ప్రాజెక్టు నుంచి చుక్క నీరు తీసుకోకుండానే.. తాము అధికారంలోకి వచ్చాకవేల కోట్ల అప్పులు కట్టాల్సి వచ్చిందని రేవంత్ ఆవేదన వ్యక్తం చేశారు. నిపుణుల కంటే ఎవరు మంచి సలహాలు ఇచ్చినా తీసుకుంటామని, కేసీఆర్ చేసిన తప్పులకు తెలంగాణ ప్రజలకు శిక్ష పడకూడదని ఆయన అన్నారు. ప్రజా సొమ్ము గోదారి పాలు కాకుండా చెప్పుకొచ్చారు. అయితే, మహారాష్ట్రలోని కొన్ని గ్రామాలు ముంపునకు గురవుతాయని అభ్యంతరాలు వచ్చాయని ముఖ్యమంత్రి రేవంత్ తెలిపారు. ఉత్తర తెలంగాణ నుంచి దక్షిణ తెలంగాణ వరకు గోదావరి నీటిని తరలించాలని ఆనాడే వైఎస్ఆర్, కాంగ్రెస్ కృషి చేసిందని రేవంత్ రెడ్డి చెప్పుకొచ్చారు. బీఆర్ఎస్ అధికారంలోకి వచ్చిన తర్వాత కమీషన్ల కోసం కేసీఆర్ ప్రాజెక్టు రీడిజైన్ చేశారని పేర్కొన్నారు. కేసీఆర్, కేటీఆర్ ఇంజనీర్లు కాదని, మానిప్యులేటర్లని రేవంత్ రెడ్డి ఆగ్రహించారు.



కాపాడటమే తమ ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని సీఎం రేవంత్ రెడ్డి స్పష్టం చేశారు. కాళేశ్వరం ప్రాజెక్టు నిర్మాణ లోపాలు, ప్రస్తుత పరిస్థితులు, ప్రాజెక్టు రీడిజైన్, నిర్మాణంలో అవినీతి వంటి అంశాలను ప్రజాభవన్ వేదికగా పవర్‌పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా రేవంత్ రెడ్డి వెల్లడించారు. ఈ సందర్భంగా కాళేశ్వరం ప్రాజెక్టుపై ఆనాడే రిటైర్డ్ ఇంజనీర్ల కమిటీ అభ్యంతరం తెలిపిందని ఆయన తెలిపారు. కమిటీ నివేదికను కేసీఆర్ తొక్కిపెట్టారని పేర్కొన్నారు. తనకు నచ్చినట్లు రిపోర్టు వచ్చేలా బాధ్యతలను వ్యాప్కోస్‌కు అప్పగించారని సీఎం రేవంత్ ఆరోపించారు. రూ.38 వేల కోట్లు ఖర్చయ్యే ప్రాజెక్టును రూ.లక్ష కోట్లకు పెంచారని సీఎం రేవంత్ విమర్శించారు. నివేదిక మారినా ఆయకట్టు ఏ మాత్రం మారలేదన్నారు. ప్రాజెక్టుపై కొన్ని అపోహలను ప్రతిపక్షం సృష్టించిందని, అవి తప్పని అన్ని ఆధారాలతో సహా చూపించామన్నారు. ఈ మేరకు కాళేశ్వరంపై నిపుణుల కమిటీ నివేదికను ప్రజల ముందుంచామని రేవంత్ పేర్కొన్నారు. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి, దివంగత వైఎస్ రాజశేఖర్ రెడ్డి జలయజ్ఞంలో భాగంగా ఆనాడు తుమ్మిడిహెట్టి ప్రాజెక్టును తలపెట్టారని సీఎం రేవంత్ రెడ్డి గుర్తు చేశారు. తుమ్మిడిహెట్టి ద్వారా తాగు, సాగునీరు, పరిశ్రమలకు నీటిని అందించాలని లక్ష్యంగా పెట్టుకున్నారని పేర్కొన్నారు. డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ ప్రాణహిత-చేవెళ్ల ప్రాజెక్టుగా ఆనాడు నామకరణం చేశారని, 16 లక్షల ఎకరాల ఆయకట్టుకు నీటిని అందించాలని లక్ష్యంగా పెట్టుకున్నారని అబద్దాలతో మభ్యపెట్టడమే వారిద్దరి నైపుణ్యమని ఎద్దేవా చేశారు. అబద్దాలు చెప్పడంలో వారికి వారే సాటి అని మండిపడ్డారు. ప్రాజెక్టు అంచనా రూ.1.47 లక్షల కోట్లకు చేరిందని కాగ్ తెలిపిందన్నారు. అబద్దాల రావుల మాటలను నాటి గవర్నర్ నమ్మారని రేవంత్ చెప్పుకొచ్చారు. డబ్బులు కొల్లగొట్టాలన్న ఆశతో ప్రాజెక్టును ప్రారంభించారని ధ్వజమెత్తారు. పక్క రాష్ట్రాల ముఖ్యమంత్రులను తీసుకొచ్చి యజ్ఞాలు చేశారని విమర్శించారు. కట్టిన ఏడాదిలోపే మేడిగడ్డ కుంగిపోయిందని, నాటి ప్రాజెక్టు ఏఈఈ లోపాలను బయటపెట్టారన్నారు. సమస్యను గుర్తించకపోవడం వల్లే కూలిపోయిందని, 2022లో వరదలకు కన్నెపల్లి పంప్‌హౌస్ మునిగిపోయిందన్నారు. 2023 అక్టోబర్‌లో ఆరు పిల్లర్లు కూలిపోయాయని, బ్యారేజీలు, డ్యామ్‌లు కడితే 25 శాతం చొప్పున నింపుతారని ముఖ్యమంత్రి రేవంత్ తెలిపారు. అయితే, కేసీఆర్ మాత్రం కట్టిన ఏడాదికే బ్యారేజీలను నింపేశారన్నారు. మేడిగడ్డ, అన్నారం, సుందిళ్ల బ్యారేజీల కింద ఆయకట్టే లేదని, మేడిగడ్డను చూపించి బంగాళాఖాతాన్ని తెచ్చినట్టు చేశారన్నారు. నీళ్లు నింపడం వల్ల బ్యారేజీలపై ఒత్తిడి ఎక్కువైందని, ఇసుక మీదనే బ్యారేజీలు కట్టడం వల్ల ప్రాజెక్టు కుంగిందని సీఎం రేవంత్ రెడ్డి పేర్కొన్నారు. ఈ పవర్ పాయింట్ ప్రజెంటేషన్‌కు ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క, మంత్రులు, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, కార్పొరేషన్ చైర్మన్లు, ఉన్నతాధికారులు హాజరయ్యారు.

# 38మందికి ఉరి

మొదటిపేజీ తరువాయి..

అహ్మదాబాద్‌లో కేవలం 70 నిమిషాల వ్యవధిలో 21 చోట్ల బాంబు దాడులతో ఉగ్రవాదులు విరుచుకుపడ్డారు. ఈ దాడుల్లో 56 మంది మరణించగా, 246 మంది తీవ్ర గాయాలపాలయ్యారు. ఆ తర్వాత సూరత్‌లో పేలని బాంబులను పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. ఈ కేసులో మొత్తం 78 మందిపై విచారణ జరగగా, 2022లో ప్రత్యేక కోర్టు 49 మందిని దోషులుగా తేల్చి, 28 మందిని నిర్దోషులుగా విడుదల చేసింది. ఉరిశిక్ష అమలుకు హైకోర్టు ధ్రువీకరణ తప్పనిసరి కావడంతో రాష్ట్ర ప్రభుత్వం శిక్షల నిర్ధారణ కోసం హైకోర్టును ఆశ్రయించింది. జస్టిస్ అల్పేష్ కొగ్జే, జస్టిస్ సమీర్ దవేలతో కూడిన గుజరాత్ హైకోర్టు ధర్మాసనం గత రెండున్నరేళ్లుగా దాదాపు 248 సార్లు అప్పీళ్లపై విచారణ జరిపి మంగళవారం తుది తీర్పు వెల్లడించింది. . 38 మందికి మరణశిక్ష, 11




మందికి జీవితఖైదు విధిస్తూ 2022లో ప్రత్యేక న్యాయస్థానం ఇచ్చిన తీర్పును సమర్థించింది. కిందికోర్టు ఇచ్చిన తీర్పును సవాలు చేస్తూ దాఖలైన పిటిషన్లను కొట్టివేసింది. ఈ పేలుళ్లలో మృతుల కుటుంబాలకు రూ.10 లక్షలు, గాయపడినవారికి రూ.5 లక్షల పరిహారం ఇవ్వాలని గుజరాత్ ప్రభుత్వాన్ని హైకోర్టు ఆదేశించింది. మార్చి 31, 2027లోగా పరిహార చెల్లింపులు పూర్తి చేయాలని పేర్కొంది. నిషేధిత ఇండియన్ ముజాహిదీన్ , సిమి ఉగ్రవాద సంస్థల కుట్రను ప్రాసిక్యూషన్ నిరూపించగలిగింది. దేశద్రోహం, హత్య నేరాలతో పాటు కఠినమైన ఉగ్రవాద నిరోధక చట్టం 'ఉపా' కింద దోషులుగా న్యాయస్థానం తేల్చింది. కాగా, దేశ చరిత్రలోనే ఒకే కేసులో ఇంతపెద్ద సంఖ్యలో 38 మందికి ఉరిశిక్షలు ఖరారు కావడం ఇదే ప్రథమం.2008 జులై 26న అహ్మదాబాద్‌లో 21 చోట్ల జరిగిన వరుస పేలుళ్లలో 56 మంది ప్రాణాలు కోల్పోయారు. 246 మంది గాయపడ్డారు. నగరవ్యాప్తంగా ఆసుపత్రులు సహా పలుచోట్ల పేలుళ్లు జరగ్గా రెండ్రోజుల తర్వాత సూరత్ లోనూ బాంబులు గుర్తించారు. ఇక పేలుళ్ల శబ్దాలకు సమీపంలో ఉన్నవారు కొంతకాలం వినికిడి శక్తి కోల్పోయారు. దర్యాప్తులో భాగంగా అహ్మదాబాద్ నగర నేరవిభాగం 100 మందిని నిందితులుగా పేర్కొంది. 78 మందిపై విచారణ చేపట్టింది. 2022లో ప్రత్యేక న్యాయస్థానం ఇచ్చిన తీర్పులో 49 మందిని దోషులుగా నిర్ధరించింది. 28 మందిని నిర్దోషులుగా విడుదల చేసింది. అప్రూవర్‌గా మారిన ఒక నిందితుడికి క్షమాభిక్ష ప్రసాదించింది. తొలుత ఇచ్చిన వాంగ్మూలాలు ఉపసంహరించుకున్న మరో నలుగురు అప్రూవర్ల కు శిక్ష విధించింది. 2002లో జరిగిన గోధ్రా అనంతర అల్లర్లకు ప్రతీకారంగానే ఈ దాడులు జరిపినట్లు నాడు వార్తలు వచ్చాయి. తర్వాత ఇండియన్ ముజాహిదీన్ బాధ్యత ప్రకటించుకుంది. ఈ కేసు విచారణ సమయంలో నాటకీయ పరిణామాలు చోటుచేసుకున్నాయి. 24 మంది నిందితులు టన్నెల్ తవ్వి జైలు నుంచి తప్పించుకునేందుకు యత్నించారు. అయితే ఆ కుట్రను పోలీసులు భగ్నం చేశారు.

## ప్రజలకు మెరుగైన సేవలను అందించడమే లక్ష్యం

మొదటిపేజీ తరువాయి..

ఎంతో దోహదపడుతుందని ఆయన పేర్కొన్నారు. వివిధ విభాగాలలోని కాంట్రాక్టు, ఔట్ సోర్సింగ్ ఉద్యోగులు, జీతాలు, బ్యాంక్ అకౌంట్ వివరాలను పూర్తిగా డిజిటలైజ్ చేయాలన్నారు. రాష్ట్రంలో దాదాపు 4800 కాంట్రాక్టు, ఔట్ సోర్సింగ్ ఏజెన్సీలు ఉండగా.. ఇందులో 4300 ఏజెన్సీలు ఉద్యోగులకు ఈఎస్ఐ, పీఎఫ్ చెల్లించడం లేదని అధికారులు ముఖ్యమంత్రికి వివరించారు. ఏజెన్సీలకు ప్రభుత్వం చెల్లింపులు చేసినా, ఉద్యోగులకు సమయానికి జీతాలు చెల్లించడం లేదని తెలిపారు. దీనిపై ప్రభుత్వం సీరియస్ గా ఉందని, అలాంటి ఏజెన్సీలపై కఠిన చర్యలు తీసుకోవాలని ముఖ్యమంత్రి అధికారులను ఆదేశించారు. డిజిటల్ గవర్నెన్స్ తో సమస్యకు చెక్ పెట్టాలని సూచించారు. కాంట్రాక్టు, ఔట్ సోర్సింగ్ ఉద్యోగులకు ఒకటి నుంచి 5వ తేదీలోగా పారదర్శకంగా జీతాలు చెల్లింపులు జరిపేందుకు డిజిటల్ గవర్నెన్స్ ఉపయోగపడుతుందన్నారు. అందుకే పూర్తి వివరాలను డిజిటలైజ్ చేయాలని తెలిపారు. ఇందుకు వివిధ విభాగాల అధికారులతో ఒక కమిటీ ఏర్పాటు చేయాలని సూచించారు. కమిటీ 100 రోజుల్లో ఈ అంశాన్ని కొలిక్కి తీసుకు రావాలని ఆదేశించారు. హెల్త్ కార్డులు, ఇతర బెనిఫిట్స్ అమలు చేసేందుకు ప్రభుత్వ ఉద్యోగుల వివరాలను కూడా డిజిలైజ్ చేయాలన్నారు. నిరంతరం మానిటరింగ్ చేసేందుకు ఆర్థిక శాఖ విభాగం ఆధ్వర్యంలో ఒక ప్రత్యేక వ్యవస్థను ఏర్పాటు చేసుకోవాలని సూచించారు. ఈ సమీక్షా సమావేశంలో ఎంపీ వేం నరేందర్ రెడ్డి, సలహాదారు రామకృష్ణారావు, ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి సంజయ్ జాజు, ప్రత్యేక ప్రధాన కార్యదర్శి జయేష్ రంజన్, సీఎం ప్రధాన కార్యదర్శి వి. శేషాద్రి, హెచ్ఆర్డి వైస్ చైర్మన్ శాంతి కుమారి, వేతన సవరణ కమిషనర్ ఎన్. శివ శంకర్,ఆర్థిక శాఖ ముఖ్య కార్యదర్శి సందీప్ కుమార్ సుల్తానియా, ప్రణాళికా విభాగం కార్యదర్శి గౌరవ్ ఉప్పల్, ఇతర ఉన్నతాధికారులు హాజరయ్యారు.



## ప్రజావాణి స్టేట్ నోడల్ అధికారిగా విద్యాసాగర్

మొదటిపేజీ తరువాయి..

సీఎం ప్రజావాణి స్టేట్ నోడల్ అధికారిగా బాధ్యతలు నిర్వహించిన దివ్య దేవరాజన్ పంచాయతీ రాజ్ శాఖ డైరెక్టర్ గా బదిలీ కావడంతో కొత్తగా పోస్టింగ్ అయిన విద్యాసాగర్ కు ఛార్జ్ అప్పగించారు. మహాత్మా జ్యోతిబా పూలే ప్రజా భవన్ లో మంగళవారం జరిగిన ఈ కార్యక్రమంలో డాక్టర్ జీ.చిన్నారెడ్డి వారిద్దరికీ శుభాకాంక్షలు తెలిపారు. దివ్య దేవరాజన్ అందించిన సేవలను చిన్నారెడ్డి కొనియాడారు. నూతన స్టేట్ నోడల్ అధికారి కే. విద్యాసాగర్ ఆధ్వర్యంలో సీఎం ప్రజావాణి కార్యక్రమం మరింత సజావుగా సాగుతుందని చిన్నారెడ్డి ఆశాభావం వ్యక్తం చేశారు.

## హోర్ముజ్ జలసంధిలో మరోసారి ఉద్రిక్తత

మొదటిపేజీ తరువాయి..

నౌకలపై మిస్సైల్స్ ప్రయోగించింది. ఈ దాడుల్లో రెండు నౌకలు దెబ్బ తిన్నాయి. ఎలాంటి ప్రాణ నష్టం జరగలేదు. ఈ విషయాన్ని అమెరికా అధికారులు మీడియాకు వెల్లడించారు. కాగా, మూడు వారాల క్రితం అమెరికా, ఇరాన్ దేశాలు మెమొరాండమ్ ఆఫ్ అండర్‌స్టాండింగ్‌పై సంతకాలు చేశాయి. ఈ ఒప్పందం ప్రకారం హోర్ముజ్ జలసంధిలో దాడులు ఆపేస్తామని ఇరాన్ ప్రకటించింది. రెండు దేశాల మధ్య శాంతి ఒప్పందం జరిగిన తర్వాత కూడా ఇరాన్ దాడులకు పాల్పడటంపై అమెరికా ఆగ్రహం వ్యక్తం చేస్తోంది. మరో ఘటనలో.. ఒమన్‌లోని లిమా తీరంలో దక్షిణ దిశగా ప్రయాణిస్తున్న ఓ ఆయిల్ ట్యాంకర్‌ను పేలుడు వస్తువు బలంగా ఢీకొట్టింది. దీని కారణంగా ఆ నౌక ఎడమ వైపు భాగంలో భారీగా మంటలు చెలరేగాయి. బ్రిటీష్ మిలిటరీకి చెందిన 'యునైటెడ్ కింగ్‌డమ్ మారిటైమ్ ట్రేడ్ ఆపరేషన్స్' ఈ ప్రమాదాన్ని అధికారికంగా ధ్రువీకరిస్తూ ప్రకటన విడుదల చేసింది.



## తెలంగాణ అభివృద్ధిలో మహిళలు, పిల్లలదే కీలక పాత్ర

మొదటిపేజీ తరువాయి..

బాలామృతం ప్లాంట్‌ను ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా సీఎం మాట్లాడుతూ.. గర్భిణీల నుంచి పిల్లలకు 6 ఏళ్లు వచ్చే వరకు పౌష్టికాహారాన్ని అందిస్తామని హామీ ఇచ్చారు. అలాగే, నర్సరీ నుంచి 12వ తరగతి వరకు విద్యార్థులందరికీ బ్రేక్‌ఫాస్ట్, లంచ్ ఏర్పాటు చేస్తున్నట్లు ప్రకటించారు. నాణ్యతను పరిశీలించేందుకు ప్రభుత్వ స్కూళ్లలోనే టీచర్లు కూడా బ్రేక్‌ఫాస్ట్, లంచ్ చేయాలని సీఎం నిర్ణయించారు. ఇక్కడ తయారు చేసే బాలమృతం ఇతర రాష్ట్రాలకు కూడా సరఫరా చేసే విధంగా ప్లాంట్ రూపొందిందని అన్నారు. మహిళలు గర్భం దాల్చిన నాటి నుంచి ఆరేళ్లపాటు బాలామృతం పంపిణీ చేస్తామని ఈ సందర్భంగా సీఎం తెలిపారు. నాలుగైదు రాష్ట్రాలకు సరఫరా చేసేలా ఈ ఎ÷-లాంట్ అభివృద్ధి చెందుతుందన్నారు. పిల్లలకు



ఓట్లు లేకపోయినా.. వారి భవిష్యత్ పట్ల తమ ప్రభుత్వానికి శ్రద్ధ ఉందని రేవంత్ రెడ్డి తెలిపారు. మహిళల సంక్షేమంపై మాట్లాడుతూ.. ప్రజా పాలన వచ్చిన 48 గంటల్లోనే ఉచిత బస్సు సౌకర్యాన్ని కల్పించామని, దీనివల్ల పనిచేసే మహిళలకు నెలకు 10 వేల వరకు ఆదా అవుతోందని చెప్పారు. ఇందిరమ్మ ఇళ్లను మహిళల పేరు మీదే ఇస్తున్నామని.. త్వరలోనే హైదరాబాద్ సిటీలో లక్ష ఇందిరమ్మ ఇళ్లు కట్టి పేదలకు పంచుతామని సీఎం భరోసా ఇచ్చారు. 2034 నాటికి కోటి మంది మహిళలను కోటీశ్వరులను చేయడమే తమ లక్ష్యమని సీఎం రేవంత్ రెడ్డి స్పష్టం చేశారు. ఇకపోతే రాజకీయాలకు అతీతంగా ఉప్పల్ నియోజకవర్గాన్ని అభివృద్ధి చేస్తానని సీఎం రేవంత్‌రెడ్డి హామీ ఇచ్చారు. నాచారంలో రూ.40 కోట్లతో నిర్మించిన బాలామృతం తయారీ ప్లాంట్‌ను ఆయన ప్రారంభించారు. తయారీ వివరాలను అక్కడి ఉద్యోగులను అడిగి తెలుసుకున్నారు. ప్లాంట్ ద్వారా గంటకు 18 టన్నుల బాలామృతం తయారు చేయనున్నట్లు సిబ్బంది తెలిపారు. మరోవైపు త్వరలోనే లక్ష ఇందిరమ్మ ఇళ్లు కట్టి పేదలకు అందిస్తామని సీఎం చెప్పారు. 'ఇప్పటి వరకు గ్రామీణ ప్రాంతాల్లో 4.5లక్షల ఇళ్లు కట్టాం. పట్టణాల్లో లక్ష ఇందిరమ్మ ఇళ్లు కట్టి పేదలకు ఇవ్వాలని లక్ష్యంగా పెట్టుకున్నాం. 2034లోగా కోటి మంది మహిళలను కోటీశ్వరులను చేస్తాం. నర్సరీ నుంచి 12వ తరగతి వరకు అల్పాహారం, నాణ్యమైన భోజనం అందిస్తున్నాం. విద్యార్థుల కోసం ఏటా రూ.27 వేల కోట్లు ఖర్చు చేస్తున్నాం. రాజకీయాలకతీతంగా ఉప్పల్ అభివృద్ధి బాధ్యత తీసుకుంటా అని అన్నారు. కార్యక్రమంలో స్థానిక నేతలతో పాటు అధికారులు పాల్గొన్నారు.

# హక ఫార్మర్ సర్వీస్ రైతు సేవా సెంటర్ ను ప్రారంభించిన...

- ఎమ్మెల్యే బండ్ల కృష్ణమోహన్ రెడ్డి



**జోగులాంబ గద్వాల జిల్లా సి కే న్యూస్ జులై 7 (మంగళవారం):** గద్వాల నియోజకవర్గం, గద్వాల మండలం అనంతపురం సేజ్ నందు హక ఫార్మర్ సర్విస్ రైతు సేవా కేంద్రంను ఎమ్మెల్యే శ్రీ బండ్ల కృష్ణమోహన్ రెడ్డి రిబ్బన్ కటింగ్ చేసి ప్రారంభించారు. ఈ సంద ర్భంగా షాప్ యజమాని ఎన్ బ్రహ్మానంద రెడ్డి కుమార్తె ఎన్ మేఘనా రెడ్డి ఎమ్మెల్యే కి శాలువా కప్పి ఘనంగా సత్కరించారు అనంతరం ఎమ్మెల్యే చేతుల మీదుగా రైతులకు ఫర్టిలైజర్ అందజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో పాల్గొన్నవా రు:మాజీ ఎంపీపీ రాజారెడ్డి, మాజీ జెడ్పీటీసీ ప్రభాకర్ రెడ్డి, జిల్లా సీనియర్ నాయకులు రమేష్ నాయుడు, నాయ కులు నరసింహారెడ్డి, రాంబాబు గౌడ్, కృష్ణారెడ్డి, వెంకటేశ్వర రెడ్డి, ఇతర నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# నూతన వీూణూ గారి మర్యాద పూర్వకంగా కలిసిన నేరడిగొండ మండల కాంగ్రెస్ శ్రేణులు



**సి కే న్యూస్** ఈ రోజు నేరడిగొండ మండల నూతన వీూణూ గా నియమితులైన జీవన్ రెడ్డి గారిని కలిసిన నేరడిగొండ మండల కన్వీనర్ ఏలేటి రాజశేఖర్ రెడ్డి గారు, ఆదిలాబాద్ జిల్లా కాంగ్రెస్ జనరల్ సెక్రటరీ ఆడే వసంత్ గారు, అదిలాబాద్ సెక్రెటరీ అగు రమేష్ బ్లాక్ కాంగ్రెస్ ప్రఫుల్ రెడ్డి గారు, లక్ష్మారెడ్డి కుమారి గ్రామ మాజీ ఉప సర్పంచ్ నరేష్ రెడ్డి గారు, కుమారి గ్రామ కాంగ్రెస్ నాయకులు రామ్ లక్ష్మణ్ గౌడ్ గారు, కపిల్ గారు, వసంత్ గారు మరియు ఇతర నాయకులు పాల్గొన్నారు

# రైతు సంక్షేమమే ప్రజా ప్రభుత్వ లక్ష్యం

- ఐదు ఎకరాల వరకు రైతుల ఖాతాల్లో రైతు భరోసా నిధుల జమ
- సీఎం రేవంత్ రెడ్డి చిత్రపటానికి కాంగ్రెస్ శ్రేణుల పాలాభిషేకం
- దేవరుప్పుల మండల కాంగ్రెస్ ఆధ్వర్యంలో కార్యక్రమం
- రైతు సంక్షేమానికి కాంగ్రెస్ ప్రభుత్వం కట్టుబడి ఉందన్న నాయకులు
- ఎమ్మెల్యే యశస్విని రెడ్డి, టీపీసీసీ ఉపాధ్యక్షురాలు ఝాన్సీరెడ్డి ఆదేశాలతో నిర్వహణ



**పాలకుర్తి/దేవరుప్పుల, సి కే న్యూస్ ప్రతినిధి పల్లె దేవేందర్ గౌడ్ :** రాష్ట్ర ప్రభుత్వం రైతుల ఖాతాల్లో రైతు భరోసా నిధులను జమ చేయడంపై దేవరుప్పుల మండల కాంగ్రెస్ నాయకులు హర్షం వ్యక్తం చేశారు. ఐదు ఎకరాల వరకు భూమి కలిగిన రైతుల ఖాతాల్లో రైతు భరోసా నిధులు జమ చేసిన సందర్భంగా మంగళవారం జనగామ--సూర్యాపేట ప్రధాన రహదారి చౌరస్తాలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చిత్రపటానికి పాలాభిషేకం నిర్వహించారు. పాలకుర్తి ఎమ్మెల్యే మామిడాల యశస్విని రెడ్డి, టీపీసీసీ ఉపాధ్యక్షురాలు హనుమాండ్ల ఝాన్సీరెడ్డి ఆదేశాల మేరకు మండల కాంగ్రెస్ అధ్యక్షుడు దావేర అనిల్ కుమార్ ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ... రైతు సంక్షేమానికి కాంగ్రెస్ ప్రభుత్వం కట్టుబడి ఉందన్నారు. అదేవిధంగా కాంగ్రెస్ ప్రభుత్వం ఎప్పుడు రైతుల సంక్షేమం కొరకే పార్టీ కృషి చేస్తుందని అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా నాయకులు కాసారపు ధర్మారెడ్డి, తోటకూరి పాండు కృష్ణ, ఎస్టీ సెల్ అధ్యక్షుడు భూక్యా సజ్జన్, ఎస్సీ సెల్ అధ్యక్షుడు ఇనుముల నాగరాజు, బీసీ సెల్ అధ్యక్షుడు కాడబోయిన గణేష్, మైనారిటీ సెల్ అధ్యక్షుడు మహ్మద్ గులాం రసూల్, మండల యువజన కాంగ్రెస్ అధ్యక్షుడు పులిగిల్ల వెంకన్న, నియోజకవర్గ యువజన ఉపాధ్యక్షుడు ఉప్పుల ప్రకాష్, మండల నాయకులు, ప్రజాప్రతినిధులు, యువజన నాయకులు, గ్రామ శాఖ అధ్యక్షులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# స్టిక్కర్ పేరుతో లిక్కర్ దందా..?

- ఒక్కో బాటిల్‌పై రూ.20 నుంచి రూ.50 వరకు అదనపు వసూళ్లు
- వైన్ షాపుల్లో లభించని బ్రాండ్లు బెల్ట్ షాపుల్లో ఎలా అందుబాటులోకి వస్తున్నాయనే అనుమానాలు
- ఎక్సైజ్ అధికారుల పర్యవేక్షణ ఎక్కడ..?
- అధికారులు మౌనం ఎందుకు వీడటం లేదు..?
- ఎక్సైజ్ అధికారులకు మామూళ్లు అందుతున్నాయా...?




**పాలకుర్తి/రాయపర్తి సి కే న్యూస్ ప్రతినిధి పల్లె దేవేందర్ గౌడ్** : వరంగల్ జిల్లా రాయపర్తి మండలంలో మద్యం విక్రయాల వ్యవహారం ప్రస్తుతం చర్చనీయాంశంగా మారింది. మండలంలోని శివ బాలాజీ, భద్రకాళి, కసా వైన్స్ నిర్వాహకులు మద్యం విక్రయాల్లో నిబంధనలను పక్కనబెట్టి ఇష్టారాజ్యంగా వ్యవహరిస్తున్నారనే ఆరోపణలు వినిపిస్తున్నాయి. ముఖ్యంగా "స్టిక్కర్" పేరుతో ఒక్కో మద్యం బాటిల్‌పై రూ.20 నుంచి రూ.50 వరకు అదనంగా వసూలు చేస్తూ బెల్ట్ షాపులకు వేస్తున్నారనే విమర్శలు వినిపిస్తున్నాయి. స్థానికుల కథనం ప్రకారం, ప్రభుత్వ నిర్ణయించిన ధరలకు మించి డబ్బులు వసూలు చేస్తున్నప్పటికీ సంబంధిత అధికారులు పట్టించుకోవడం లేదని స్థానికులు ఆరోపిస్తున్నారు. బెల్ట్ షాపులకు మద్యం కొనుగోలు చేసేందుకు వచ్చిన వినియోగదారులు అదనపు ధరలు చెల్లించి కొనుగోలు చేస్తూ గ్రామాలలో లోకి తీసుకెళ్లి మళ్ళీ అదనంగా బెల్ట్ షాపు నిర్వాహకులు అదనంగా ఒక్కో బాటిల్ పై 30 నుండి 50 రూపాయల వరకు బ్రాండ్ ను బట్టి అమ్మకాలు జరుపుతున్నారు. సామాన్య ప్రజలు పొద్దంతా కష్ట పడి వొచ్చి బెల్ట్ షాపులకు పరిమితం అవ్వడం వల్ల కుటుంబాలు రోడ్డున పడుతున్నాయి అని స్థానికులు చెప్పుకొచ్చారు. ఇంత జరుగుతున్న కూడా ఎక్సైజ్ అధికారులు మాత్రం మౌనం వీడటం లేదు.

### బెల్ట్ షాపులకు ప్రత్యేక సరఫరా..?

రాయపర్తి మండలంలో బెల్ట్ షాపుల వ్యవహారం కూడా తీవ్ర చర్చకు దారితీస్తోంది. వైన్ షాపుల్లో అందుబాటులో లేవని చెప్పే కొన్ని బ్రాండ్లు, అదే సమయంలో బెల్ట్ షాపుల్లో మాత్రం సులభంగా లభిస్తున్నాయని స్థానికులు ప్రశ్నిస్తున్నారు. దీంతో వైన్ షాపుల నుంచే బెల్ట్ షాపులకు ప్రత్యేకంగా మద్యం సరఫరా జరుగుతోందా అనే అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. బెల్ట్ షాపుల నిర్వాహకుల నుంచి అధిక మొత్తంలో నగదు తీసుకొని మద్యం విక్రయాలు జరుపుతున్నారనే ఆరోపణలు వినిపిస్తున్నాయి. ఈ వ్యవహారంలో సంబంధిత శాఖల పర్యవేక్షణ లోపించిందని పలువురు అభిప్రాయపడుతున్నారు.

### ఎక్సైజ్ అధికారుల పాత్రపై ప్రశ్నలు

సాధారణంగా అక్రమ మద్యం విక్రయాలు, బెల్ట్ షాపుల నిర్వహణ, ధరల ఉల్లంఘనలపై తనిఖీలు నిర్వహించాల్సిన బాధ్యత ఎక్సైజ్ శాఖ అధికారులదే. అయితే రాయపర్తి మండలంలో పరిస్థితి భిన్నంగా కనిపిస్తోందని స్థానికులు పేర్కొంటున్నారు. బెల్ట్ షాపులపై తనిఖీలు నిర్వహించడం, స్టిక్కర్లు పరిశీలించడం వంటి చర్యలు అధికారుల కంటే వైన్ షాపుల నిర్వాహకులే చేపడుతున్నారనే వార్తలు స్థానిక ప్రజలను ఆశ్చర్యానికి గురిచేస్తున్నాయి. అధికారుల అధికారాలను ప్రైవేట్ వ్యక్తులు వినియోగిస్తున్నారా అనే ప్రశ్నలు తలెత్తుతున్నాయి.

### తనిఖీలు ఎందుకు లేవు..?

మండలంలోని పలు వైన్ షాపులపై తరచూ ఆరోపణలు వస్తున్నప్పటికీ ఎక్సైజ్ శాఖ అధికారులు ఇప్పటివరకు సమగ్ర తనిఖీలు నిర్వహించకపోవడంపై స్థానికులు అసంతృప్తి వ్యక్తం చేస్తున్నారు. అదనపు ధరల వసూళ్లు, బెల్ట్ షాపులకు మద్యం సరఫరా, స్టిక్కర్ వ్యవహారం వంటి అంశాలపై విచారణ చేపట్టాల్సిన అవసరం ఉందని డిమాండ్ చేస్తున్నారు. అన్ని ఆరోపణలు బహిరంగంగా వినిపిస్తున్నా అధికారులు ఎందుకు స్పందించడం లేదు..?,మద్యం విక్రయాల్లో జరుగుతున్న అవకతవకలపై చర్యలు తీసుకోవడంలో జాప్యం ఎందుకు..? అనే ప్రశ్నలు ప్రజల నుంచి వస్తున్నాయి.

### స్థానికుల డిమాండ్

రాయపర్తి మండలంలోని మద్యం విక్రయాలపై ప్రత్యేక దృష్టి సారించి, వైన్ షాపులు మరియు బెల్ట్ షాపులపై ఆకస్మిక తనిఖీలు నిర్వహించాలని స్థానికులు కోరుతున్నారు. అదనపు ధరల వసూళ్లు, అక్రమ సరఫరా ఆరోపణలపై సమగ్ర విచారణ చేపట్టి బాధ్యులపై కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేస్తున్నారు. అలాగే మద్యం విక్రయాల్లో పారదర్శకత తీసుకువచ్చి, వినియోగదారుల నుంచి ప్రభుత్వ నిర్ణయించిన ధరలకే విక్రయాలు జరిగేలా చర్యలు చేపట్టాలని ప్రజలు కోరుతున్నారు.

# రోడ్డు పనులను యుద్ధ ప్రాతిపదికన పూర్తి చేయాలి:



జిల్లా కలెక్టర్ రాజర్షి షా

ప్రజలకు సురక్షితమైన, సౌకర్యవంతమైన రవాణా అందించడమే లక్ష్యంగా రోడ్డు నిర్మాణ పనులను వేగవంతం చేసి, నాణ్యత ప్రమాణాలతో నిర్దేశిత గడువులోగా పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ రాజర్షి షా అధికారులను ఆదేశించారు.


మంగళవారం ఈదులసావర్గామ్ నుంచి నిపాని మీదుగా అర్లీ(టీ) వరకు రూ.18 కోట్ల వ్యయంతో చేపడుతున్న రోడ్డు అభివృద్ధి పనులను జిల్లా కలెక్టర్ క్షేత్రస్థాయిలో పరిశీలించారు. పనుల పురోగతిపై సంబంధిత అధికారులను అడిగి తెలుసుకున్నారు. ఇప్పటివరకు రూ.5 కోట్లతో చేపట్టిన పనులు పూర్తయ్యాయని, ప్రస్తుతం రూ.3 కోట్ల వ్యయంతో సుమారు మూడు కిలోమీటర్ల మేర దెబ్బతిన్న రహదారిని పునర్నిర్మిస్తున్న పనులను ఆయన పరిశీలించారు.


వర్షాకాలాన్ని దృష్టిలో ఉంచుకుని పనులను మరింత వేగవంతం చేయాలని, ఎక్కడా నాణ్యతలో రాజీ పడకుండా ఇంజినీరింగ్ ప్రమాణాలను కచ్చితంగా పాటించాలని కలెక్టర్ స్పష్టం చేశారు. రహదారి పనుల కారణంగా ప్రయాణికులకు అసౌకర్యం కలగకుండా అవసరమైన భద్రతా చర్యలు చేపట్టాలని, హెచ్చరిక బోర్డులు, ట్రాఫిక్ మళ్లింపు ఏర్పాట్లు చేయాలని అధికారులకు సూచించారు.

ప్రజల రాకపోకలకు ఇబ్బందులు తలెత్తకుండా యుద్ధ ప్రాతిపదికన పనులను పూర్తి చేసి, త్వరితగతిన రహదారిని అందుబాటులోకి తీసుకురావాలని సంబంధిత శాఖ అధికారులు, కాంట్రాక్టర్‌ను కలెక్టర్ ఆదేశించారు.

ఈ కార్యక్రమంలో రోడ్లు, భవనాల శాఖ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ నర్సయ్య, కాంట్రాక్టర్ నవీన్, సుమన్, ఇంజినీరింగ్ అధికారులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# రెండు కీలక శాసనసభ కమిటీల్లో సభ్యత్వం పొందిన వనపర్తి ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి





TELANGANA LEGISLATURE
BULLETIN

No.30 MONDAY, THE 6TH DAY OF JULY, 2026

All Members of the Telangana Legislature are informed that under the Rules of Procedure and Conduct of Business in the Telangana Legislative Assembly and Legislative Council, the following Members of Legislative Assembly and Members of Legislative Council have been nominated as Chairpersons and Members to serve on the following Welfare and other Joint Committees, Legislative Council Committees and Legislative Assembly Committees for the year, 2026-27:

3. COMMITTEE ON WELFARE OF MINORITIES:

| | | |
|---|---|---|
| 1. | Sri Laxmi Kantha Rao Thota | Chairman |
| 2. | Sri Bathula Laxma Reddy | Member from Assembly |
| 3. | Sri Megha Reddy Tudi | -do- |
| 4. | Sri Minampally Rohith | -do- |
| 5. | Sri Madhavaram Krishna Rao | -do- |
| 6. | Sri Kaleru Venkatesh | -do- |
| 7. | Sri Payal Shanker | -do- |
| 8. | Sri Akbar Uddin Owaisi | -do- |
| 9. | Sri Parupati Venkatram Reddy | Member from Council |
| 10. | Sri Mirza Riyaz Ul Hassan Effendi | -do- |
| 11. | Sri Gorati Venkanna (Venkataiah) | -do- |

4. RULES COMMITTEE:

| | | |
|---|---|---|
| 1. | Hon'ble Speaker, Telangana Legislative Assembly. | Chairman |
| 2. | Sri Balu Naik Nenavath | Member |
| 3. | Sri Donthi Madhava Reddy | -do- |
| 4. | Sri Megha Reddy Tudi | -do- |
| 5. | Dr. Murali Naik Bhukya | -do- |
| 6. | Sri Danam Nagender | -do- |
| 7. | Sri Kalvakuntla Taraka Rama Rao(KTR) | -do- |
| 8. | Sri Prashanth Reddy Vemula | -do- |
| 9. | Sri Kotta Prabhakar Reddy | -do- |
| 10. | Sri Akbar Uddin Owaisi | -do- |
| 11. | Sri Kunamneni Sambasiva Rao | -do- |

**సీకే న్యూస్ ప్రతినిధి, వనపర్తి జిల్లా** తెలంగాణ శాసనసభ 2026--27 సంవత్సరానికి ప్రకటించిన వివిధ శాసనసభ కమిటీల్లో వనపర్తి ఎమ్మెల్యే శ్రీ తూడి మేఘారెడ్డి రెండు కీలక కమిటీలకు సభ్యునిగా నియమితులయ్యారు. ఒకేసారి రెండు ముఖ్యమైన కమిటీల్లో చోటు దక్కడం ఆయనపై రాష్ట్ర నాయకత్వం ఉంచిన విశ్వాసానికి నిదర్శనంగా రాజకీయ వర్గాలు అభిప్రాయపడుతున్నాయి.

తెలంగాణ శాసనసభ విడుదల చేసిన అధికారిక బులెటిన్ ప్రకారం, శ్రీ తూడి మేఘారెడ్డి మైనారిటీల సంక్షేమ కమిటీ (జశీఎఎఱ్‌వవ శీఅ ఔవశ్రీఱaతీవ శీట వీఱఅశీతీఱ్‌ఱవం), అలాగే రూల్స్ కమిటీ (=బశ్రీవం జశీఎఎఱ్‌వవ) సభ్యునిగా నియమితులయ్యారు.

మైనారిటీల సంక్షేమ కమిటీకి అధ్యక్షుడిగా లక్ష్మీకాంతారావు వ్యవహరించనుండగా, ఈ కమిటీ రాష్ట్రంలోని మైనారిటీల సంక్షేమం, విద్య, ఉపాధి, అభివృద్ధి కార్యక్రమాలు, సంక్షేమ పథకాల అమలుపై సమీక్ష నిర్వహించి ప్రభుత్వానికి అవసరమైన సూచనలు అందించనుంది.

అదేవిధంగా, అసెంబ్లీ స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్ అధ్యక్షతన పనిచేసే రూల్స్ కమిటీలో సభ్యునిగా తూడి మేఘారెడ్డి సభ నిర్వహణకు సంబంధించిన నియమాలు, విధివిధానాల రూపకల్పన, సవరణలు మరియు శాసనసభ పనితీరును మరింత సమర్థవంతంగా తీర్చిదిద్దే అంశాలపై తన సూచనలు అందించనున్నారు.

ఈ సందర్భంగా ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి మాట్లాడుతూ, తనపై నమ్మకం ఉంచి ఈ బాధ్యతలు అప్పగించిన తెలంగాణ ముఖ్యమంత్రి శ్రీ ఎనుముల రేవంత్ రెడ్డి, శాసనసభ స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్, పార్టీ అధిష్ఠానానికి హృదయపూర్వక కృతజ్ఞతలు తెలిపారు.

ప్రజల ఆకాంక్షలకు అనుగుణంగా శాసనసభ కమిటీల్లో చురుకైన పాత్ర పోషిస్తూ, రాష్ట్ర అభివృద్ధితో పాటు వనపర్తి నియోజకవర్గ ప్రజల సమస్యలను సమర్థవంతంగా ప్రస్తావించి, తన బాధ్యతలను నిబద్ధతతో నిర్వహిస్తానని ఎమ్మెల్యే పేర్కొన్నారు.

# అక్రమంగా వధశాలలకు చిన్న ఎడ్లను తరలిస్తున్న ముఠా అరెస్ట్

- 9 చిన్న ఎడ్లు, 5 కిలోల మాంసం స్వాధీనం -- వాహనం సీజ్
- జంతు సంరక్షణ చట్టాలను ఉల్లంఘించే వారిపై కఠిన చర్యలు తప్పవు -- టూ టౌన్ సీఐ కె. నాగరాజు



జంతువులను అక్రమంగా వధశాలలకు తరలిస్తూ చట్టాలను ఉల్లంఘించే వారిపై జిల్లా పోలీస్ శాఖ ప్రత్యేక నిఘా కొనసాగిస్తోందని, ఇలాంటి అక్రమాలకు పాల్పడే వారిపై కఠిన చర్యలు తప్పవని టూ టౌన్ పోలీస్ స్టేషన్ ఇన్‌స్పెక్టర్ కె. నాగరాజు హెచ్చరించారు. గత రాత్రి టూ టౌన్ పోలీస్ స్టేషన్ పరిధిలో చేపట్టిన ప్రత్యేక వాహన తనిఖీలలో ఒక అనుమానాస్పద వాహనాన్ని ఆపి తనిఖీ చేయగా, అందులో 9 చిన్న ఎడ్లను అమానుషంగా తాళ్లతో కట్టి వధశాలలకు తరలిస్తున్న ముఠా పట్టుబడింది. తనిఖీలో 5 కిలోల మాంసం కూడా స్వాధీనం చేసుకుని, ఎడ్లను తరలిస్తున్న వాహనాన్ని సీజ్ చేశారు. విచారణలో నిందితులు నిజామాబాద్ జిల్లా ఇందల్వాయి మండలానికి చెందిన వారిగా గుర్తించారు. ఎలాంటి చట్టబద్ధమైన అనుమతులు, వెటర్నరీ వైద్యుడి ఆరోగ్య ధ్రువీకరణ పత్రం లేకుండానే జంతువులను అక్రమంగా తరలిస్తున్నట్లు, అలాగే కొనుగోలుకు సంబంధించిన పత్రాలు కూడా లేవని పోలీసులు గుర్తించారు. స్వాధీనం చేసుకున్న 9 చిన్న ఎడ్లను గోశాలకు తరలించి సంరక్షణకు అప్పగించారు. ఈ ఘటనపై టూ టౌన్ పోలీస్ స్టేషన్‌లో కేసు నమోదు చేసి దర్యాప్తు కొనసాగిస్తున్నారు.

**నిందితుల వివరాలు:**

ూ1) అబ్దుల్ జహీర్ (29), తండ్రి: అబ్దుల్ ఖాదీర్, ఇందల్వాయి, నిజామాబాద్ జిల్లా.

ూ2) అబ్దుల్ నజీర్ (40), తండ్రి: అబ్దుల్ ఖాదీర్, ఇందల్వాయి, నిజామాబాద్ జిల్లా.

ూ3) అబ్దుల్ రఫీక్ (29), తండ్రి: అబ్దుల్ ఖాదీర్, ఇందల్వాయి, నిజామాబాద్ జిల్లా.

ూ4) అబ్దుల్ బషీర్ ఏ బషీర్ ఖురేషి (32), తండ్రి: అబ్దుల్ ఖాదీర్, ఇందల్వాయి, నిజామాబాద్ జిల్లా.

జంతువులను అక్రమంగా రవాణా చేయడం, వధించడం, మాంసం అక్రమ వ్యాపారం నిర్వహించడం వంటి చట్టవిరుద్ధ కార్యకలాపాలపై జిల్లా పోలీస్ శాఖ నిరంతరం ప్రత్యేక నిఘా కొనసాగిస్తోందని, ఇటువంటి సమాచారం తెలిసిన ప్రజలు వెంటనే పోలీసులకు తెలియజేయాలని టూ టౌన్ సీఐ కె. నాగరాజు విజ్ఞప్తి చేశారు.

# గంజాయి రహిత జిల్లానే లక్ష్యం... ప్రతి పోలీసు సిబ్బంది జవాబుదారీతనంతో పనిచేయాలి



- ఇచ్చోడ పోలీస్ స్టేషన్‌లో నూతన ఎస్‌హెచ్‌ఓ కార్యాలయం ప్రారంభించిన జిల్లా ఎస్పీ
- గంజాయి నిర్మూలనలో ప్రతిభ కనబరిచిన సిబ్బందికి నగదు రివార్డులు
- శాంతిభద్రతలు, ట్రాఫిక్ నియంత్రణపై, రికార్డులు నవీకరణ ప్రత్యేక దృష్టి
- జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్ ఐపీఎస్

ఆదిలాబాద్ జిల్లాను పూర్తిస్థాయిలో గంజాయి రహిత జిల్లాగా తీర్చిదిద్దేందుకు ప్రతి పోలీసు అధికారి, సిబ్బంది సమిష్టిగా కృషి చేయాలని జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్ ఐపీఎస్ సూచించారు. గంజాయి సాగు, రవాణా, విక్రయాలు, వినియోగంపై రాజీపడకుండా కఠిన చర్యలు తీసుకోవాలని, గంజాయి కేసులను గుర్తించి సమర్థవంతంగా పనిచేసే సిబ్బందిని నగదు రివార్డులతో అభినందిస్తామని తెలిపారు. మంగళవారం ఇచ్చోడ పోలీస్ స్టేషన్‌లో నూతనంగా నిర్మించిన స్టేషన్ హౌస్ ఆఫీసర్ (ఎస్‌హెచ్‌ఓ) కార్యాలయాన్ని జిల్లా ఎస్పీ శాస్త్రోక్తంగా, వేదమంత్రాల నడుమ ప్రారంభించారు. అనంతరం ఎస్‌హెచ్‌ఓ కె. నరేష్ కుమార్ చేత పూజా కార్యక్రమాలు నిర్వహించి, అధికారుల సమక్షంలో ఆయనను విధుల కుర్చీలో కూర్చోబెట్టి ప్రజల ధన, మాన, ప్రాణ రక్షణకు అంకితభావంతో పనిచేయాలని, పోలీస్ స్టేషన్‌ను ప్రజలకు మరింత చేరువ చేసే విధంగా సేవలందించాలని సూచించారు. అనంతరం పోలీసు అధికారులు, సిబ్బందితో కలిసి పోలీస్ స్టేషన్ పరిశీలించి జిల్లా ఎస్పీ పలు ఆదేశాలు జారీ చేశారు. ఈ సందర్భంగా సిబ్బందితో మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ జవాబుదారీతనం, సమయపాలన, క్రమశిక్షణ, నిజాయితీతో విధులు నిర్వహించాలని, పెండింగ్ కేసులు, వర్టికల్స్ విధానాన్ని అమలు చేస్తూ రికార్డులు లేకుండా ఎప్పటికప్పుడు నవీకరణ చేపట్టాలని ఆదేశించారు. మండల పరిధిలో ఎలాంటి అసాంఘిక, చట్టవ్యతిరేక కార్యకలాపాలకు అవకాశం ఇవ్వకుండా నిరంతర నిఘా కొనసాగించాలని సూచించారు. ముఖ్యంగా ప్రతిరోజూ వాహన తనిఖీలు నిర్వహిస్తూ డ్రంక్ అండ్ డ్రైవ్, ఓపెన్ డ్రింకింగ్, నంబర్ ప్లేట్ లేని వాహనాలు, ట్రాఫిక్ నిబంధనల ఉల్లంఘనలపై ప్రత్యేక డ్రైవ్‌లు చేపట్టాలని స్పష్టం చేశారు. మండల కేంద్రంలో ట్రాఫిక్ సమస్యలు తలెత్తకుండా ముందస్తు చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. రోడ్డు ప్రమాదాల నివారణకు చేపడుతున్న "అరైవ్ అలైవ్" కార్యక్రమాన్ని మరింత విస్తృతంగా అమలు చేయాలని, "కాకి కిడ్స్" కార్యక్రమం ద్వారా విద్యార్థులు, యువత, ప్రజల్లో రోడ్డు భద్రతపై అవగాహన కల్పించాలని, రోడ్డు ప్రమాదాలను నివారించాలని సూచించారు. గంజాయి నిర్మూలనలో ప్రజల భాగస్వామ్యంతో పాటు పోలీసు సిబ్బంది చురుకైన పాత్ర పోషించాలని, గంజాయి సాగు, రవాణా, విక్రయాలు, వినియోగంపై సమాచారం సేకరించి చట్టపరమైన చర్యలు తీసుకోవాలని జిల్లా ఎస్పీ పునరుద్ఘాటించారు.

ఈ కార్యక్రమంలో ఉట్నూర్ ఏఎస్పీ రుత్వీక్ సాయి కొట్టే ఐపీఎస్, ఇచ్చోడ రూరల్ సీఐ సి.హెచ్. రమేష్, ఇచ్చోడ ఇన్‌స్పెక్టర్ కె. నరేష్ కుమార్, ఎస్సైలు ఈశ్వర్, రామకృష్ణ మరియు పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

# బీజేపీ అంగ సంస్థలా ఎన్నికల కమిషన్ వ్యవహరిస్తోంది : సీపీఐ

- అర్హులైన ఓటర్ల హక్కులను కాలరాయొద్దని డిమాండ్
- తొర్రూరులో ముగిసిన సీపీఐ మహబూబాబాద్ జిల్లా రాజకీయ శిక్షణ తరగతులు



**పాలకుర్తి/తొర్రూర్, సి కే న్యూస్ ప్రతినిధి పల్లె దేవేందర్ గౌడ్ :** కేంద్ర ఎన్నికల సంఘం చేపట్టిన ప్రత్యేక ఓటర్ల జాబితా సవరణ (ఎస్ఐఆర్) ప్రక్రియ ప్రజాస్వామ్య స్ఫూర్తికి విరుద్ధంగా మారకూడదని సీపీఐ రాష్ట్ర సహాయ కార్యదర్శి తక్కళ్లపల్లి శ్రీనివాసరావు అన్నారు. 2002 నాటి ఓటర్ల జాబితాలను ప్రామాణికంగా తీసుకోవడం వల్ల అద్దె ఇళ్లలో నివసించే వారు, వలస కార్మికులు సహా లక్షలాది మంది అర్హులైన ఓటర్లు తమ ఓటు హక్కును కోల్పోయే ప్రమాదం ఉందని ఆందోళన వ్యక్తం చేశారు. తొర్రూరులో నిర్వహించిన మూడు రోజుల రాజకీయ శిక్షణ శిబిరాల ముగింపు సమావేశంలో ఆయన ప్రసంగించారు. నల్ల సుధాకర్‌రెడ్డి అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి బి. విజయసారథి, రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు బి. అజయ్ తదితరులు పాల్గొన్నారు. సాంకేతిక లోపాలు, వయస్సు తారతమ్యాల పేరుతో సామాన్య ప్రజల ఓట్లను తొలగించే ప్రయత్నాలను తీవ్రంగా ఖండిస్తున్నామని పేర్కొన్నారు.

### ఓటర్ల జాబితా సవరణ పారదర్శకంగా నిర్వహించాలి

బూత్ లెవల్ అధికారుల ద్వారా అడుగుతున్న పత్రాలు, నిబంధనలపై స్పష్టత లేక ప్రజల్లో గందరగోళం నెలకొందని తక్కళ్లపల్లి శ్రీనివాసరావు అన్నారు. అధికార పక్షానికి లబ్ధి చేకూరేలా విపక్షాలకు అనుకూల ప్రాంతాల్లో ఓట్ల తొలగింపునకు ప్రయత్నాలు జరుగుతున్నాయని ఆరోపించారు. ఓటర్ల ధృవీకరణ కోసం ఆధార్ కార్డుతో పాటు డ్రైవింగ్ లైసెన్స్, రేషన్ కార్డు వంటి ఇతర గుర్తింపు పత్రాలను కూడా అనుమతించాలని డిమాండ్ చేశారు.

### దేశంలో కమ్యూనిజానిదే భవిష్యత్తు : తక్కళ్లపల్లి

ప్రపంచవ్యాప్తంగా పెట్టుబడిదారీ విధానం సంక్షోభంలో కూరుకుపోతుండగా కమ్యూనిస్టు అనుకూల శక్తులు బలపడుతున్నాయని తక్కళ్లపల్లి శ్రీనివాసరావు పేర్కొన్నారు. దేశంలో నిరుద్యోగం, పేదరికం, ధరల పెరుగుదల, సామాజిక అసమానతలు పెరుగుతున్న నేపథ్యంలో కమ్యూనిజానికే భవిష్యత్తు ఉందని అన్నారు. భారతదేశంలో అనేక నిర్బంధాలను ఎదుర్కొని నేటి వరకు నిలబడ్డ చరిత్ర సీపీఐదేనని చెప్పారు. సమావేశంలో సీపీఐ జిల్లా కార్యదర్శి బి. విజయసారథి, మాజీ రాష్ట్ర కౌన్సిల్ సభ్యుడు తమ్మెర విశ్వేశ్వరరావు, రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు బి. అజయ్, సారథి రెడ్డి, కట్టెబోయిన శ్రీనివాస్, హోమ బిక్షపతి, బందు మహేందర్, కిరణ్, లక్ష్మణ్, పెరుగు కుమార్, రేశపల్లి నవీన్, చింతకుంట్ల వెంకన్న, మామిండ్ల సాంబలక్ష్మి, కట్లోజు పాండురంగాచారి, వరిపల్లి వెంకన్న, నెల్లూరు నాగేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

# ఎమ్మార్పీఎస్ జెండాను ఆవిష్కరించిన

- మండల అధ్యక్షులు రామస్వామి



**జులై 07 (సీ కే న్యూస్) చేగుంట:** చేగుంట మండల కేంద్రంలో ఎమ్మార్పీఎస్ జెండాను ఆవిష్కరించారు, త్యాగాల పునాదుల మీద నిర్మించబడ్డ చరిత్రను పలకరిస్తే ఖచ్చితంగా ఒక పేరు గర్జిస్తుంది.. కాలం కడుపుతో ఉండి కొందరు వీరులకు జన్మనిస్తే, అలా అంటరాని కొలిమిలోంచి పుట్టి, అణగారిన సమాజం తలెత్తుకొని బతికేలా చేసిన విప్లవాత్మక యోధుడే మాన్యశ్రీ, పద్మశ్రీ మందకృష్ణ మాదిగ. ఆయన జన్మదినాన్ని, అలాగే ఎమ్మార్పీఎస్ 32వ ఆవిర్భావ దినోత్సవాన్ని పురస్కరించుకుని చేగుంట మండల కేంద్రంలో వేడుకలు అత్యంత వైభవంగా జరిగాయి. 'దళిత రత్న' శ్రీ కొలుపుల రామస్వామి మాదిగ ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షులు ఉ రుక్మాపూర్ ఉపసర్పంచ్ ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో ఆయన ఎమ్మార్పీఎస్ జెండాను ఘనంగా ఆవిష్కరించారు. ఈ విజయవంతమైన వేడుకకు చేగుంట మండల ఉపసర్పంచ్‌ల ఫోరమ్ అధ్యక్షులు మహమ్మద్ రఫీ, మండల సలహాదారులు నీల రాములు, కొన్మండ శంకర్ మాదిగ, ఏకలవ్య సంఘం జిల్లా అధ్యక్షులు ఎరుకల లక్ష్మీనారాయణ, అలాగే ఓరుగంటి నరేష్ మాదిగ, నీల భిక్షపతి మాదిగ, బక్క కిశోర్ మాదిగ, అక్బర్, బక్క నరేష్ మాదిగ తదితర ముఖ్య నాయకులు, కార్యకర్తలు భారీ సంఖ్యలో పాల్గొని మందకృష్ణ మాదిగ గారి పోరాట పటిమను కొనియాడారు.

# వరంగల్ పోలీస్ కమిషనర్‌ను కలిసిన ఎమ్మెల్యే యశస్విని రెడ్డి

- పుష్పగుచ్ఛం అందజేసి శుభాకాంక్షలు తెలిపిన ఎమ్మెల్యే

**పాలకుర్తి, సి కే న్యూస్ ప్రతినిధి పల్లె దేవేందర్ గౌడ్ :** వరంగల్ నూతన పోలీస్ కమిషనర్‌గా ఇటీవల బాధ్యతలు స్వీకరించిన ఐపీఎస్ అధికారి ఎన్. శ్వేతా రెడ్డిని పాలకుర్తి ఎమ్మెల్యే యశస్విని రెడ్డి మంగళవారం మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే యశస్విని రెడ్డి పుష్పగుచ్ఛం అందజేసి శుభాకాంక్షలు తెలిపారు. వరంగల్ పోలీస్ కమిషనరేట్ పరిధిలో శాంతిభద్రతల పరిరక్షణతో పాటు ప్రజలకు మెరుగైన పోలీసు సేవలు అందించేందుకు చేపట్టే కార్యక్రమాలు విజయవంతం కావాలని ఆకాంక్షించారు. పాలకుర్తి నియోజకవర్గానికి సంబంధించిన శాంతిభద్రతల అంశాలు, ప్రజా సమస్యల పరిష్కారంలో పోలీసు శాఖ సహకారం కొనసాగాలని ఎమ్మెల్యే కోరారు.



ప్రజలకు సమర్థవంతమైన సేవలు అందించేందుకు పోలీసు శాఖ ఎల్లప్పుడూ కట్టుబడి ఉంటుందని పోలీస్ కమిషనర్ ఎన్. శ్వేతా రెడ్డి తెలిపారు.

# గురుకులాలు, హాస్టళ్లలో క్లీన్ అండ్ గ్రీన్ కు ప్రాధాన్యం,మెనూ అమలులో రాజీ ఉండొద్దు



- బీసీ స్టడీ సర్కిల్స్ బలోపేతానికి ప్రత్యేక కమిటీ
- జూలై 16 నుంచి కులవృత్తుల మేళా.. అన్ని కులాలకు అవకాశం
- స్కిల్ డెవలప్మెంట్‌తో బీసీలకు మరిన్ని ఉపాధి అవకాశాలు ఎకనామిక్ సపోర్ట్ స్కీమ్స్‌పై అధ్యయనం చేయాలి
- బీసీ సంక్షేమ శాఖలో సంక్షేమం, నాణ్యత, ఉపాధి కల్పనకు ప్రాధాన్యత
- బీసీ సంక్షేమ శాఖ ఉన్నతాధికారులతో సమీక్షా సమావేశంలో మంత్రి పొన్నం ప్రభాకర్

**సి కె న్యూస్ ప్రతినిధి హైదరాబాద్:**
గురుకులాలు, హాస్టళ్లు ప్రారంభమై 20 రోజులు పూర్తైన నేపథ్యంలో గత సమీక్షా సమావేశంలో తీసుకున్న నిర్ణయాల అమలుపై బీసీ సంక్షేమ శాఖకు సంబంధించిన కార్యక్రమాలపై సచివాలయంలో రవాణా మరియు బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ ఉన్నతాధికారులతో సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ గురుకులాలు, హాస్టళ్లు పరిశుభ్రంగా, పచ్చదనంతో కూడిన క్లీన్ అండ్ గ్రీన్ వాతావరణంలో ఉండేలా అధికారులు ప్రత్యేక చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ప్రభుత్వం నిర్ణయించిన మెనూను అన్ని గురుకులాలు, హాస్టళ్లలో తప్పనిసరిగా అమలు చేయాలని సూచించారు.

జిల్లా బీసీ సంక్షేమ అధికారులు (డీబీసీవోలు) క్రమశిక్షణతో విధులు నిర్వహిస్తూ విద్యార్థుల సంక్షేమానికి అత్యంత ప్రాధాన్యత ఇవ్వాలని మంత్రి స్పష్టం చేశారు. ప్రజాప్రతినిధులు తరచూ గురుకులాలు, హాస్టళ్లను సందర్శించి విద్యార్థుల పరిస్థితులను స్వయంగా పరిశీలించాలని సూచించారు.స్టడీ సర్కిల్స్‌లో మరింత నాణ్యత పెంపొందించేందుకు, సివిల్స్‌తో పాటు వృత్తి శిక్షణ, నైపుణ్యాభివృద్ధి కార్యక్రమాలను సమర్థవంతంగా అమలు చేసేందుకు ప్రత్యేక కమిటీని ఏర్పాటు చేయాలని మంత్రి ఆదేశించారు. ఢిల్లీ, అహ్మదాబాద్ వంటి ఇతర రాష్ట్రాల్లో విజయవంతంగా అమలవుతున్న స్టడీ సర్కిల్స్ విధానాలను అధ్యయనం చేసి రాష్ట్రంలో అమలు చేసేలా చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు.

జూలై 16 నుంచి హెచ్‌ఎండీఏ గ్రౌండ్స్‌లో నిర్వహించనున్న కులవృత్తుల మేళాలో అన్ని కులాల సంప్రదాయ వృత్తిదారులకు సమాన అవకాశాలు కల్పించాలని సూచించారు. మహిళల ఆర్థిక స్వావలంబనకు తోడ్పడే కుట్టు మిషన్ పథకం అమలు కోసం సమగ్ర విధి విధానాలను రూపొందించాలని ఆదేశించారు.బీసీ సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో స్కిల్ డెవలప్మెంట్ కార్యక్రమాలను మరింత విస్తృతంగా చేపట్టి ఉపాధి అవకాశాలను పెంచాలని, ఎకనామిక్ సపోర్ట్ స్కీమ్స్‌పై సమగ్ర అధ్యయనం చేసి అమలుకు ప్రతిపాదనలు సిద్ధం చేయాలని సూచించారు.

ఐఐటీలు, ఐఐఎంలలో సీట్లు సాధించిన గురుకుల విద్యార్థులకు అందించే ల్యాప్‌టాప్‌ల పంపిణీపై సమగ్ర నివేదిక సమర్పించాలని మంత్రి ఆదేశించారు. బీసీ సంక్షేమ శాఖ కమిషనర్, గురుకులాల కార్యదర్శి ఆకస్మికంగా గురుకులాలు, హాస్టళ్లను తనిఖీ చేస్తూ విద్యార్థులకు నాణ్యమైన సౌకర్యాలు అందుతున్నాయో లేదో నిరంతరం పర్యవేక్షించాలని సూచించారు. కాటమయ్య రక్షణ కవచాల శిక్షణ పూర్తి చేసుకొని కిట్లు అందని జిల్లాల్లో వెంటనే పంపిణీ పూర్తి చేయాలని అధికారులను మంత్రి ఆదేశించారు.

ఈ సమీక్షా సమావేశంలో బీసీ సంక్షేమ శాఖ కార్యదర్శి బాలమయదేవి, గురుకులాల కార్యదర్శి సైదులు, బీసీ సంక్షేమ శాఖ అధికారులు మల్లయ్య బట్టు, అలోక్ కుమార్, మామిడి హరికృష్ణ, శ్రీనివాస్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# అయోధ్య కానుకల చోరీపై సీబీఐ విచారణ జరపాలి: సీపీఐ

- కానుకల చోరీపై బీజేపీ బాధ్యత వహించాలి
- తొర్రూరులో సీపీఐ ఆధ్వర్యంలో రాస్తారోకో నిర్వహణ



**తొర్రూర్, సి కే న్యూస్ ప్రతినిధి పల్లె దేవేందర్ గౌడ్ :** అయోధ్య రామమందిరంలో భక్తులు సమర్పించిన కానుకల చోరీ వ్యవహారంపై వెంటనే సీబీఐ విచారణ జరిపించి, బాధ్యులపై కఠిన చర్యలు తీసుకోవాలని సీపీఐ రాష్ట్ర సహాయ కార్యదర్శి తక్కళ్లపల్లి శ్రీనివాసరావు డిమాండ్ చేశారు. ఈ మేరకు మంగళవారం మహబూబాబాద్ జిల్లా తొర్రూరులో సీపీఐ ఆధ్వర్యంలో రాస్తారోకో నిర్వహించారు. ఈ సందర్భంగా తక్కళ్లపల్లి శ్రీనివాసరావు మాట్లాడుతూ, అయోధ్య రామమందిరంలో భక్తుల కానుకల దుర్వినియోగం, చోరీ ఆరోపణలు వెలుగులోకి వచ్చినప్పటికీ కేంద్ర ప్రభుత్వం నిర్లక్ష్యంగా వ్యవహరిస్తోందని విమర్శించారు. ఘటనపై పూర్తి స్థాయి సీబీఐ విచారణ జరిపి వాస్తవాలను వెలుగులోకి తీసుకురావాలని కోరారు.

### దేవాలయాల పవిత్రతకు భంగం కలగొద్దు

హిందుత్వం పేరుతో రాజకీయాలు చేస్తున్న బీజేపీ ప్రభుత్వం దేవాలయాల సంపదను రక్షించడంలో విఫలమైందని ఆరోపించారు. ఆలయాల ఆస్తులు, భక్తుల విశ్వాసం కాపాడాల్సిన బాధ్యత ప్రభుత్వంపై ఉందని పేర్కొన్నారు. దేవుడికి చెందిన ఆస్తి దేవుడికే దక్కాలని, ఆలయాల పవిత్రతకు భంగం కలిగించే చర్యలను సహించబోమని స్పష్టం చేశారు. రామమందిరం అంశంలో జరిగిన పరిణామాలు భక్తుల మనోభావాలను దెబ్బతీసే విధంగా ఉన్నాయని, దీనిపై పారదర్శక దర్యాప్తు జరిపి బాధ్యులను శిక్షించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సీపీఐ జిల్లా కార్యదర్శి బి. విజయసారథి, మాజీ రాష్ట్ర కౌన్సిల్ సభ్యుడు తమ్మెర విశ్వేశ్వరరావు, రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు బి. అజయ్ సారథి రెడ్డి, నన్ను సుధాకర్ రెడ్డి, కట్టెబోయిన శ్రీనివాస్, ఓం భిక్షపతి, బందు మహేందర్, కిరణ్, లక్ష్మణ్, పెరుగు కుమార్, రేశపల్లి నవీన్, చింతకుంట్ల వెంకన్న, మామిండ్ల సాంబలక్ష్మి, కట్లోజు పాండురంగాచారి, వరిపల్లి వెంకన్న, నెల్లూరు నాగేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

# పొగుళ్లపల్లి సొసైటీలో రూ. 2 కోట్ల నష్టం ..?

బ్యాంకు అప్పు తీర్చిన... సొసైటీ !




**సి కె న్యూస్ ప్రతినిధి** మహబూబాబాద్ జిల్లా, కొత్తగూడ మండలంలోని పొగుళ్లపల్లి సహకార సొసైటీ ఆర్థిక సంక్షోభం నుంచి బయటపడేందుకు కీలక అడుగు వేసింది. 1994 నాటి ఎల్.టి (గా) రుణాల కారణంగా సొసైటీకి దాదాపు రూ. 2 కోట్ల నష్టం వాటిల్లగా, ఆ భారాన్ని తగ్గించుకునేందుకు సొసైటీ యాజమాన్యం బ్యాంకుకు ఆ మొత్తాన్ని చెల్లించి క్లియర్ చేసింది.

సొసైటీలో మొత్తం 4400 మంది సభ్యులు ఉండగా, అత్యంత విడ్డూరంగా కేవలం 15 మంది సభ్యుల వద్దే రూ. 2 కోట్ల అసలు, వడ్డీ బకాయిలు నిలిచిపోయాయి. ఈ పరిస్థితిని చక్కదిద్దేందుకు, సొసైటీ ఇప్పుడు 'వన్ టైం సెటిల్మెంట్' (రూ) మార్గాన్ని చేయాలి ని ఆలోచన.?.

బ్యాంకు అప్పు తీర్చినప్పటికీ, ఆ 15 మంది సభ్యుల నుంచి సొసైటీ తన బాకీలను ఎలా వసూలు చేసుకుంటుంది? అనేది ఇప్పుడు మండల కేంద్రంలో చర్చనీయాంశంగా మారింది. ఆ బకాయిలను రాబట్టి సొసైటీని పూర్తిస్థాయిలో లాభాల బాట పట్టిస్తారా? లేక ఈ సమస్య ఇలాగే కొనసాగుతుందా? అన్నది వేచి చూడాలి.

# ఆశావర్కర్ల హామీను తక్షణమే అమలు చేయాలి - సిఐటియు నాయకులు షేక్ యాకోబ్ డిమాండ్

**గరిడేపల్లి సికే న్యూస్ ప్రతినిధి సందీప్ నాయక్ గుగులోతు** ఆశా వర్కర్లకు పిఆర్సి ఇవ్వరా సిఐటియు డిమాండ్ ఈరోజు మండల కేంద్రంలో ఆశా వర్కర్ల జనరల్ బాడీ జరిగినది ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి సిఐటియు జిల్లా నాయకులు ఎస్ కే యాకూబ్ మాట్లాడుతూ ఆశా వర్కర్ల తోటి ఎస్ డి సి సర్వే చేయించి ఎన్ని రోజులైనప్పటికీ ఆ సర్వే కి సంబంధించిన బిల్లులు ఇంతవరకు ఇవ్వలేదని అన్నారు పల్స్ పోలియో చేసిన కూడా ఇంకా కొన్ని పెండింగులు ఉన్నాయని ఆల్ బెండజల్ వేసిన పెండింగులు కూడా ఇవ్వలేదని అన్నారు ఈ రాష్ట్ర ప్రభుత్వం ఎన్నికల ముందు ఆశలను కూడా ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించి కనీస వేతనం 26,000 ఇస్తామని హామీ ఇచ్చి రెండున్నర సంవత్సరాలు అయినా పట్టించుకోవటం లేదని ఆవేదన వ్యక్తం చేశారు కరోనా టైంలో ప్రాణాలు లెక్క చేయకుండా పనిచేసిన ఆశలు దేవుళ్ళతో సమానమని అప్పుడు చెప్పి ఇప్పుడు వారిని మర్చిపోవడం సరైనది కాదని అన్నారు ప్రభుత్వ ఉద్యోగులు లాగే ఆశలు కూడా పిఆర్సి ఇస్తామని చెప్పి ఒకటి రెండు నెలలు వచ్చి ఇప్పుడు అసలే మర్చిపోయారని అన్నారు సెకండ్ ఇయర్ నెంబర్ గా నియమించాలని ఇచ్చిన హామీలు అమలు చేయకపోతే భవిష్యత్తులో పోరాటాలు చేవెల్ చేస్తుందని అన్నారు ఈ కార్యక్రమంలో కడప నాగమణి పోలేపల్లి భూ బొమ్మ స్వర్ణ సుజాత లత ధనలక్ష్మి ప్రమీల పద్మ భవాని సైదమ్మ లక్ష్మి వెంకటమ్మ వెంకటమ్మ తదితరులు పాల్గొన్నారు



## ఆదివాసి యువకుడికి అరుదైన అవకాశం



**సి కె న్యూస్ జూలై 7** ఇచ్చోడ మండల పరిధిలోని దుబార్ పేట్ గ్రామానికి చెందిన కాత్లె ఆనంద్ రావు కి అరుదైన అవకాశం లభించింది నేపాల్ దేశంలో జరుగు ఎవరెస్ట్ బేస్ క్యాంప్ లో ఎవరెస్ట్ అధిరోహణకు భారతదేశము నుండి ఐదుగురికి అవకాశం రాగా అందులో తెలంగాణ రాష్ట్రం అదిలాబాద్ జిల్లా నుండి ఆనంద్ రావు కి అవకాశం రావడం విశేషం......

ఈ సందర్భంగా కాత్లె ఆనంద్ మాట్లాడుతూ.....

నేపాల్ దేశంలో జూలై 27 నుండి ఆగస్టు 20 తేది వరకు జరగబోయే ఎవరెస్ట్ బేస్ క్యాంపులో నాకు అవకాశం రావడం నా అదృష్టంగా భావిస్తున్నాను కానీ పేద కుటుంబంలో జన్మించిన నాకు అడ్మిషన్ ఫీజ్ మరియు నేపాల్ దేశనికి వెళ్లడానికి రవాణా ఖర్చులు పెట్టడానికి తీవ్ర ఇబ్బందులు పడుతున్నాను దాతలు ముందుకు వచ్చి ఈ కార్యక్రమానికి అయ్యే 2,50,000 వేల రూపాయలను సహాయం చేసి ఆదుకుంటారని వేడుకుంటున్నాను అని అన్నారు

## ఏన్కూరు మండలవ్యాప్తంగా భక్తిశ్రద్ధలతో శీతల భవాని వేడుకలు

- ఆధ్యాత్మిక శోభతో శీతల భవాని ఉత్సవాలు
- శీతల భవాని నామస్మరణతో మారుమోగిన తండాలు



**సి కె న్యూస్ ప్రతినిధి ఇస్లావత్ నరసింహా ఏన్కూరు జులై 07 2026:** ఏన్కూరు మండలంలోని అన్ని గ్రామాలు, తండాల్లో బంజారా సమాజానికి ఆరాధ్య దైవమైన శ్రీ శీతల భవాని అమ్మవారి వేడుకలను అత్యంత భక్తిశ్రద్ధలతో, సంప్రదాయబద్ధంగా ఘనంగా నిర్వహించారు. ఉదయం నుంచే గ్రామాల్లో పండుగ వాతావరణం నెలకొనగా, బంజారా మహిళలు సంప్రదాయ దుస్తులు, ఆభరణాలతో ప్రత్యేక ఆకర్షణగా నిలిచారు. పెద్దలు, యువతీ--యువకులు, వృద్ధులు, చిన్నారులు కుటుంబ సమేతంగా అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు, నైవేద్యాలు సమర్పించి మొక్కులు చెల్లించుకున్నారు.

శీతల భవాని అమ్మవారి ఆలయాలు భక్తులతో కిక్కిరిసిపోయాయి. అమ్మవారికి పూలతో, పండ్లతో, కొబ్బరికాయలు, నైవేద్యాలతో విశేషంగా అలంకరించి ప్రత్యేక పూజలు నిర్వహించారు. భక్తులు భజనలు, మంగళహారతులతో అమ్మవారిని స్తుతిస్తూ భక్తిరసంలో మునిగిపోయారు. గ్రామాలన్నీ శీతల భవాని నామస్మరణతో మారుమోగాయి.

ఈ సందర్భంగా రైతులు ఈ ఏడాది సమృద్ధిగా వర్షాలు కురిసి పంటలు సమృద్ధిగా పండాలని, వరి, మొక్కజొన్న, పత్తి,మిర్చి తదితర పంటలు మంచి దిగుబడులు ఇవ్వాలని ప్రార్థించారు. పాడి పశువులు ఆరోగ్యంగా ఉండి పాలు సమృద్ధిగా ఇవ్వాలని, పశు సంపద అభివృద్ధి చెందాలని, గ్రామాల్లో వ్యవసాయం సుభిక్షంగా సాగాలని అమ్మవారిని వేడుకున్నారు.

అలాగే ప్రతి కుటుంబం ఆయురారోగ్యాలతో, సుఖసంతోషాలతో ఉండాలని, పిల్లలు విద్యలో రాణించాలని, యువతకు మంచి ఉద్యోగాలు, ఉపాధి అవకాశాలు లభించాలని, వ్యాపారాలు అభివృద్ధి చెందాలని, గ్రామాల్లో శాంతి, సౌభ్రాతృత్వం నెలకొనాలని, ప్రతి ఇంటా సిరిసంపదలు వెల్లివిరియాలని భక్తులు ప్రత్యేక ప్రార్థనలు చేశారు. గ్రామాల్లో అంటువ్యాధులు, అనారోగ్య సమస్యలు దూరమై ప్రజలందరూ ఆరోగ్యంగా జీవించాలని కూడా అమ్మవారిని ప్రార్థించారు.

శీతల భవాని అమ్మవారిని ఆరాధించడం బంజారా సంస్కృతి, సంప్రదాయాలకు ప్రతీకగా భావిస్తారని పెద్దలు తెలిపారు. ప్రతి ఏడాది తరతరాలుగా కొనసాగుతున్న ఈ వేడుకలు సమాజ ఐక్యతను, కుటుంబ బంధాలను మరింత బలోపేతం చేస్తున్నాయని వారు పేర్కొన్నారు.

ఈ సందర్భంగా బంధుమిత్రులు, బంధువులు ఒకచోట చేరి పండుగను ఆనందోత్సాహాల మధ్య జరుపుకున్నారు. చిన్నారుల నుంచి వృద్ధుల వరకు ప్రతి ఒక్కరూ ఉత్సాహంగా పాల్గొని పండుగకు మరింత శోభ తీసుకొచ్చారు. మండలవ్యాప్తంగా జరిగిన శీతల భవాని వేడుకలు భక్తి, సంప్రదాయం, ఐకమత్యానికి ప్రతీకగా నిలిచి గ్రామాల్లో ఆధ్యాత్మిక వాతావరణాన్ని నెలకొల్పాయి.

## ఉమ్మడి వరంగల్ జిల్లా కార్మిక సంఘ గర్జన సభ

- తెలంగాణ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గిన్నారపు మహేందర్



**సీకే న్యూస్ జూలై7 మంగళవారం హనుమకొండ జిల్లా ధర్మసాగర్ మండలం ప్రతినిధి కమలాకర్** మడికొండలోని కరిష్మా గార్డెన్ ఆవరణంలో తెలంగాణ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గిన్నారపు మహేందర్ ఆధ్వర్యంలో ఉమ్మడి వరంగల్ జిల్లా కార్మిక సంఘ గర్జన సమావేశం ఏర్పాటు చేశారు.ఈ సమావేశమునకు టి జి బి ఎన్ ఆర్ ,కె ఎస్ రాష్ట్ర అధ్యక్షులు ముఖ్య అతిథులుగా దరిపెల్లి చంద్రం హాజరయ్యారు.

కార్మిక సంఘ కార్యకర్తలను ఉద్దేశించి తెలంగాణ రాష్ట్ర కార్మిక సంఘ ప్రధాన కార్యదర్శి గిన్నారపు మహేందర్, తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు దరిపల్లి చంద్రం మాట్లాడుతూ భవన నిర్మాణ కార్మికులందరికీ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం చొరవ తీసుకొని కార్మిక సంఘాలకు మేలు చేయాలని, తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవత్ రెడ్డి, కార్మిక శాఖ మంత్రి వర్యులు గడ్డం వివేక్ స్వామి మాయెడల మేము అడిగే ప్రతిపాదనలను ప్రతి కార్మిక కుటుంబానికి ఈ,ఎస్,ఐ, సౌకర్యం కల్పించాలి.ప్రతి కార్మికుడికి 5000 పెన్షన్ వర్తింప చేయాలి, వెల్ఫేర్ బోర్డుకు కార్మిక సంఘ చైర్మన్ ను ఎన్నుకోవాలి, కార్మికునికి సంఘ కార్డు ఇస్తూ అది జీవితాంతం ఉపయోగపడేలా చూడాలి, కార్మిక సంఘం పిల్లలకు పై చదువుల కొరకు స్కాలర్షిప్ వర్తింప చేయాలని అన్నారు.

ఈ కార్యక్రమంలో ఉమ్మడి ఏడు జిల్లాలకు సంబంధించినటువంటి కార్మిక సంఘ ముఖ్య నాయకులు, కార్మికులు పాల్గొన్నారు.

## ధర్మసాగర్ లో ఘనంగా ఎమ్మార్పీఎస్ ఆవిర్భావ దినోత్సవం,మంద కృష్ణ మాదిగ జన్మదిన వేడుకలు.

గంగారం శ్రీనివాస్ మాదిగ ఎం ఎస్ పి, హనుమకొండ జిల్లా అధికార ప్రతినిధి



**సి కె న్యూస్ జూలై 7 మంగళవారం హన్మకొండ జిల్లా ధర్మసాగర్ మండలం ప్రతినిధి కమలాకర్**

ధర్మసాగర్ మండల కేంద్రంలోని అమరవీరుల స్తూపం సమీపంలో ఎమ్మార్పీఎస్ గ్రామ శాఖ అధ్యక్షులు నక్క ప్రవీణ్ మాదిగ ఆధ్వర్యంలో ఎమ్మార్పీఎస్ 32వ ఆవిర్భావ దినోత్సవం , మందకృష్ణ మాదిగ జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించడం జరిగినది.

ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథి ఎమ్మెస్పీ జిల్లా అధికార ప్రతినిధి, ఎమ్మార్పీఎస్ ధర్మసాగర్ మండల ఇంచార్జ్ గంగారపు శ్రీనివాస్ మాదిగ పాల్గొని మాట్లాడుతూ ఎమ్మార్పీఎస్ 32 సంవత్సరాలు సుదీర్ఘ పోరాటంలో పద్మ శ్రీ మంద కృష్ణ మాదిగ అనేకమైన పోరాటాలు చెయ్యడం జరిగింది.

గుండె జబ్బుల చిన్నారుల కోసం ఉచిత గుండె ఆపరేషన్,వృద్ధులకు, వితంతువులకు,వికలాంగులకు పెన్షన్ పెంపు , రేషన్ బియ్యం పెంపు, ఆరోగ్య శ్రీ , తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు కోసం అమరులైన వారికోసం కుటుంబానికి 10 లక్షల ఎక్స్గ్రేషియా,ఐదు ఎకరాల భూమి, ఇంటికో ఉద్యోగం, పోలీస్ సెలక్షన్స్ లో కట్ ఆఫ్ మార్క్స్, ఇలా అనేకమైన పోరాటాలు చెయ్యడం జరిగింది.

మందకృష్ణ మాదిగ సమ సమాజ నిర్మాణం కోసం,మనవ హక్కుల పరిరక్షణ కోసం అనేక రకాలుగా ఉద్యమ పోరాటాలు చేయడమైనది.

మంద కృష్ణ మాదిగ ఉద్యమ పోరాట సేవలను కేంద్ర ప్రభుత్వం గుర్తించి మందకృష్ణ మాదిగ కు గౌరవ రాష్ట్రపతి ద్రౌపది మూర్మ్ చేతుల మీదుగా పద్మశ్రీ అవార్డును బహుకరించడం జరిగినది,

ఈ కార్యక్రమంలో పొడిశెట్టి ప్రతాప్ మాదిగ ఎమ్మార్పీఎస్ జిల్లా నాయకులు, సోంపల్లి అన్వేష్ మాదిగ ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షులు, సింగారపు పవన్ మాదిగ ఎమ్మార్పీఎస్ మండల ఉపాధ్యక్షులు, బొడ్డు సురేష్ కాంగ్రెస్ పార్టీ మండల సీనియర్ నాయకులు, మాచర్ల బాబు మాదిగ విహెచ్ పిఎస్ మండల అధ్యక్షులు, చింత రమేష్ బాబు పాస్టర్, కొట్టే లెనిన్ జర్నలిస్టు, నక్క సుమన్ జర్నలిస్ట్ , కొట్టే భానుచందర్ జర్నలిస్ట్ నాలుగవ వార్డు సభ్యులు, చిలుక రాజు ప్రధాన కార్యదర్శి చిలుక సది డప్పు కళాకారులు, పోలుమారి మధుకర్, చింత టోని, చింత నాని, చిలుక భరత్, మాచర్ల రాజు, సదిరం రాకేష్, కన్నెపోగు నితీష్, దేవర సమ్మయ్య , నక్క పవన్ గ్రామ ప్రచార కార్యదర్శి, నమిండ్ల రేవంత్, నక్క సురేష్ గ్రామ ప్రధాన కార్యదర్శి , బొక్క విశ్వంత్ గ్రామ ఉప అధ్యక్షులు , పాల్గొన్నారు.

## SIR కార్యక్రమాన్ని యుద్ధ ప్రాతిపదికన పూర్తి చేయాలి: ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి



**సీకే న్యూస్ ప్రతినిధి, వనపర్తి జిల్లా:**గోపాల్పేట మండల కేంద్రంలోని మినీ ఫంక్షన్ హాల్లో కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో నిర్వహించిన సమగ్ర ఓటరు జాబితా సవరణ (ా×=) బీఎల్ఏల అవగాహన సమావేశంలో వనపర్తి ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి, జిల్లా కాంగ్రెస్ అధ్యక్షుడు శివసేన రెడ్డి పాల్గొన్నారు.

ఈ సందర్భంగా ఎమ్మెల్యే మేఘారెడ్డి మాట్లాడుతూ గోపాల్పేట, ఏదుల, రేవల్లి మండలాల్లో ా×= నమోదు ప్రక్రియ ఆశించిన స్థాయిలో సాగడం లేదని ఆందోళన వ్యక్తం చేశారు. ప్రతి బీఎల్ఏ తన పరిధిలో ఇంటింటికీ వెళ్లి ఓటరు నమోదు, మార్పులు, చేర్పులు, తొలగింపుల ప్రక్రియను వేగవంతం చేసి కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని సూచించారు.

ప్రతిపక్ష పార్టీలు ఈ కార్యక్రమాన్ని అత్యంత ప్రాధాన్యంగా తీసుకుని పనిచేస్తున్నాయని, అధికార పార్టీలోని నాయకులు, కార్యకర్తలు నిర్లక్ష్యం ప్రదర్శించడం తగదని పేర్కొన్నారు. ా×= కార్యక్రమంపై కాంగ్రెస్ పార్టీ అధిష్ఠానం ప్రత్యేక దృష్టి సారించిందని, బాధ్యతలను విస్మరించిన వారిపై చర్యలు తీసుకునే అవకాశం ఉందని హెచ్చరించారు.

మిగిలిన 20 రోజుల సమయాన్ని పూర్తిగా వినియోగించుకుని ప్రతిరోజూ ఉదయం 7 గంటల నుంచి 10 గంటల వరకు గ్రామాల్లో ఇంటింటి ప్రచారం నిర్వహించాలని సూచించారు. అర్హులైన ప్రతి ఒక్కరి ఓటరు నమోదు పూర్తయ్యేలా బీఎల్ఏలు, పార్టీ శ్రేణులు సమన్వయంతో పనిచేయాలని పిలుపునిచ్చారు.

అలాగే రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలను ప్రజలకు వివరించి ప్రభుత్వంపై అవగాహన కల్పించాలని సూచించారు. కొన్ని ప్రాంతాల్లో దొంగ ఓట్ల నమోదుకు ప్రయత్నాలు జరుగుతున్నాయనే సమాచారం ఉందని, అలాంటి అక్రమాలను గుర్తించి అడ్డుకోవాలని పార్టీ శ్రేణులకు సూచించారు. పారదర్శకమైన, నిష్పాక్షికమైన ఓటరు జాబితా రూపొందేలా ప్రతి ఒక్కరూ బాధ్యతాయుతంగా వ్యవహరించాలని కోరారు.

ఈ కార్యక్రమంలో జిల్లా, మండల కాంగ్రెస్ నాయకులు, బీఎల్ఏలు, ప్రజాప్రతినిధులు, యువ నాయకులు, కార్యకర్తలు తదితరులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## ఎమ్మెల్సీ నవీన్ రెడ్డి పై షాద్ నగర్ పోలీస్ స్టేషన్ లో ఫిర్యాదు



పోలీసులకు ఫిర్యాదు చేసిన కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షుడు నలమోని శ్రీధర్

**సి కే న్యూస్ షాద్ నగర్ :జులై 7:**మహబూబ్ నగర్ ఎమ్మెల్సీ నవీన్ రెడ్డి పై షాద్ నగర్ పోలీస్ స్టేషన్లో కాంగ్రెస్ పార్టీ నాయకులు ఫిర్యాదు చేశారు. మంగళవారం రంగారెడ్డి జిల్లా షాద్ నగర్ పోలీస్ స్టేషన్ లో పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు నలమోని శ్రీధర్ ఎమ్మెల్సీ నవీన్ రెడ్డి పై లిఖితపూర్వక ఫిర్యాదు చేశారు. ఎమ్మెల్సీ నవీన్ రెడ్డి మంగళవారం షాద్ నగర్ చౌరస్తాలో సిద్ధాపూర్ డంపింగ్ యార్డ్ వ్యతిరేక కమిటీ ఆధ్వర్యంలో జరిగిన ఆందోళన కార్యక్రమంలో స్థానిక ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ పై అభ్యంతరకర వ్యాఖ్యలు చేయడం రాళ్లతో బట్టలు ఊడదీసి కొట్టి చంపాలని ప్రజలను ఇతరులను రెచ్చగొట్టే విధంగా మాట్లాడడం శాంతి భద్రతలకు వివాదం కల్పించేలా ఉన్న అతని చర్యలపై పోలీసులు కేసులో నమోదు చేసి దర్యాప్తు చేపట్టాలని కోరారు. శాంతియుత వాతావరణం లో ఉన్న ఈ ప్రాంతాన్ని తన మాటలు ప్రసంగాలతో రెచ్చగొడుతూ సాక్షాత్తు ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ నే చంపాలని టార్గెట్ గా పెట్టుకుని రెచ్చగొట్టిన తీరు అప్రజా స్వామీ కమని ఇలాంటి చర్యలు రాజకీయాల్లో సరికాని వారు పేర్కొన్నారు. వివాదాస్పద వ్యాఖ్యలతో అందరినీ రెచ్చగొట్టే విధంగా మాట్లాడుతూ ఎమ్మెల్యే శంకర్ విషయంలో వ్యవహరించిన తీరు ఆక్షేపనియమని దీని ద్వారా కాంగ్రెస్ పార్టీలో కలవరం మొదలైందని కార్యకర్తల మనోభావాలు దెబ్బతిన్నాయని శాంతి భద్రతలకు విఘాతం కల్పించే వ్యాఖ్యలపై పూర్తిస్థాయిలో విచారణ జరిపి చర్య తీసుకోవాలని కోరారు. ఈ విషయమై స్థానిక సీఐ సీతారాంను వివరణ అడుగగా ఫిర్యాదు అందిందని ఆయన స్పష్టం చేశారు.ఈ సందర్భంగా మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ మొహమ్మద్ అలీ ఖాన్ బాబర్, మాజీ మున్సిపల్ చైర్మన్ అగ్గనూర్ విశ్వం, గిరిజన రాష్ట్ర నాయకులు రఘునాయక్, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు బాలరాజు గౌడ్, శ్రీశైలం గౌడ్, డాకం మనీష్, ముబారక్ అలీ ఖాన్, బాలు నాయక్, రోమియో రమేష్, నాని, లింగాడిగూడ ఉప సర్పంచ్ అశోక్, అనిల్ కుమార్ తదితరులు పాల్గొన్నారు..

## సీనియర్ జర్నలిస్టు బొలగాని శ్రీనివాస్ అకాల మరణం పాత్రికేయ లోకనికి తీరని లోటు



**పాలకుర్తి/తొర్రూరుసి కే న్యూస్ప్రతినిధి పల్లె దేవేందర్ గౌడ్ :** మహబూబాబాద్ జిల్లా తొర్రూరు మండలం చీకటాయపాలెం గ్రామానికి చెందిన సీనియర్ జర్నలిస్టు బొలగాని శ్రీనివాస్ అకాల మరణం పాత్రికేయ వర్గాలను తీవ్ర విషాదంలోకి నెట్టింది. ముఖ్యంగా తొర్రూరు మండల పరిధిలోని సీనియర్, జూనియర్ జర్నలిస్టులు ఆయన మృతితో తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేస్తూ తమ ప్రగాఢ సంతాపాన్ని తెలియజేస్తున్నారు. ఫోటో స్టూడియోతో తన వృత్తి జీవితాన్ని ప్రారంభించిన బొలగాని శ్రీనివాస్, అనంతరం చిన్న చిన్న కేబుల్ ఛానళ్లలో పనిచేస్తూ తన ప్రతిభను నిరూపించుకున్నారు. క్రమంగా ఎదుగుతూ ప్రముఖ వార్తా సంస్థ ఏబీఎన్ న్యూస్ వరకు చేరుకుని తనదైన శైలిలో వార్తలను అందిస్తూ జర్నలిజంలో ప్రత్యేక గుర్తింపు సంపాదించారు. వృత్తిపట్ల అంకితభావం, నిజాయితీ, క్రమశిక్షణతో పనిచేసిన శ్రీనివాస్, ఎంతో మంది యువ జర్నలిస్టులకు మార్గదర్శకుడిగా నిలిచారు. కొత్తగా వృత్తిలోకి వచ్చిన రిపోర్టర్లకు సూచనలు, సలహాలు ఇస్తూ వారిని ప్రోత్సహించడంలో ఎప్పుడూ ముందుండేవారని తోటి పాత్రికేయులు గుర్తుచేసుకుంటున్నారు. బొలగాని శ్రీనివాస్ మరణం జర్నలిజం రంగానికి తీరని లోటని పలువురు పాత్రికేయులు అభిప్రాయపడుతున్నారు. ఆయన ఆత్మకు శాంతి చేకూరాలని ప్రార్థిస్తూ, కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలియజేస్తున్నారు.

## ప్రజాస్వామ్య వ్యతిరేక రాజకీయాలకు తెలంగాణలో తావు లేదు

- పార్టీ ఆదేశాలను పాటిస్తూ ా×= పట్ల అప్రమత్తంగా ఉండాలి
- సిరికొండ మండల్ సర్ అబ్సర్వర్ ఏలేటి అశ్విన్ రెడ్డి
- సిరికొండ లో ా×= ప్రక్రియను పరిశీలించిన ఆదిలాబాద్ జిల్లా నాయకులు ఏలేటి అశ్విన్ రెడ్డి



**సి కె న్యూస్ ప్రతినిధి** నేడు సిరికొండ పట్టణ కేంద్రంలోని జరుగుతున్న ా×= ఎన్యుమరేషన్ ప్రక్రియను స్థానిక కాంగ్రెస్ నాయకులతో కలిసి 158 బూత్ లోని దీూూ మరియు దీూూ-2 గోర్బాండ్ సంజయ్ తో కలిసి డే టు డే డాటా ఏలేటి అశ్విన్ రెడ్డి గారు పరిశీలించారు .ఈ సందర్భంగా అశ్విన్ అన్న గారు మాట్లాడుతూ, ఓటు అనేది ప్రజాస్వామ్యానికి పునాది అని, ప్రతి అర్హుడైన ఓటరు పేరు జాబితాలో ఉండేలా అధికారులు పారదర్శకంగా, నిష్పక్షపాతంగా ఎన్యుమరేషన్ ఫారాలను నింపేలా ా×= ప్రక్రియను నిర్వహించాలని కోరారు. అర్హులైన ప్రతి ఒక్కరూ తమ వివరాలను సక్రమంగా నమోదు చేసుకోవాలని, ఎవరూ ఈ అవకాశాన్ని నిర్లక్ష్యం చేయవద్దని సూచించారు .ఇంటింటికీ వెళ్లి వివరాలు సేకరిస్తున్న దీూూ మరియు దీూూ 2లకు ప్రజలు సహకరించాలని, అవసరమైన పత్రాలను అందించి ఎన్యుమరేషన్ ప్రక్రియను విజయవంతం చేయాలని ఆయన విజ్ఞప్తి చేశారు. సిరికొండ మండల్లో ప్రస్తుతం దాదాపు 70 నుండి 80% వరకు ప్రక్రియ పూర్తయ్యిందని ఇలాగే చురుకుగా ఈ ప్రక్రియను మరికొంత మంది సిబ్బంది పెట్టి తొందరగా పూర్తి చేయాలని పార్టీ శ్రేణులకు సూచించారు.ఓటరు జాబితాలో గందరగోళం సృష్టించి ఓట్లను తొలగించడం ద్వారా రాజకీయ లబ్ధి పొందాలన్నదే బీజేపీ ప్రయత్నం అని కానీ తెలంగాణలో ప్రజాస్వామ్య వ్యతిరేక రాజకీయాలకు తావు లేదన్నారు .సర్ ప్రక్రియ పూర్తయ్యే వరకు పార్టీ కార్యకర్తలు.దీూూ-2 లు అప్రమత్తంగా ఉండాలని తెలియచేసారు.ప్రజాస్వామ్యాన్ని బలోపేతం చేసే ఈ కార్యక్రమంలో ప్రతి పౌరుడు బాధ్యతాయుతంగా పాల్గొనాలని పిలుపునిచ్చారు ఈ కార్యక్రమంలో సిరికొండ మండల అధ్యక్షులు కంచం లక్ష్మణ్,సిరికొండ మండల్ సర్పంచుల సంఘం అధ్యక్షులు బొడ్డు దత్తాత్రి,జిల్లా కాంగ్రెస్ సెక్రటరీ ఇమామ్,మైనార్టీ చైర్మన్ రంజాన్,రాంపూర్ సర్పంచ్ ప్రవీణ్,కొండాపూర్ సర్పంచ్ లక్ష్మణ్,ఉపసర్పంచ్ బాదు పటేల్,మాజీ జీపీటీసీ చంద్రకళ రఘురాం,మాజీ మండల అధ్యక్షులు ౦ఎ ఇమామ్,=ఱూూ మండల అధ్యక్షులు సదానందం,రామారావు,రషీద్,గజానంద్,ఆఫీస్,ముక్ర కం,గేడం దత్తు,బోథ్ నియోజకవర్గ యువజన కాంగ్రెస్ ఉపాధ్యక్షులు గుడాల అనీష్,సోనాల మండల అధ్యక్షుడు గాజుల పోతన్న,కసిరే పోతన్న,కిషన్,నరేష్ రెడ్డి.గోపుల శివ,నడికుంట ప్రవీణ్,రాంలక్ష్మణ్ గౌడ్,మనోజ్ ,సతీష్ తదితరులు పాల్గొన్నారు.

CK NEWS చంద్ర కాంత్ తెలుగు దినపత్రిక


# జీవో నెంబర్ 641 రద్దు చేయాలని షాద్ నగర్ లో భారీ ఆందోళన





- నా ఊరు.. నా మండలం అంటివి .. జీవో ఎట్లొచ్చే..
- ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ ను రాళ్లతో కొట్టి చంపండి
- పాలమూరు ఎమ్మెల్సీ ఎన్. నవీన్ కుమార్ రెడ్డి సంచలన వ్యాఖ్యలు
- ఎమ్మెల్యే శంకర్ తో సహా కాంగ్రెస్ అనుచరులకు 50 కోట్ల రూపాయల ముడుపులు
- సిద్ధాపూర్ డంపింగ్ యార్డ్ వ్యతిరేక ఆందోళన కమిటీ ఆధ్వర్యంలో బిఆర్ఎస్ రోడ్డుపై ధర్నా
- మా భూముల్లోకి వస్తే అధికారులను బట్టలు ఊడదీసి కొట్టాలని పిలుపు
- మాజీ ఎమ్మెల్యేలు స్పందించండి..
- చెత్త ఎమ్మెల్యే అంటూ బిజెపి నేత పాలమూరు విష్ణువర్ధన్ రెడ్డి వ్యాఖ్యలు
- డంపింగ్ యార్డ్ వ్యతిరేక కమిటీ చైర్మన్ ఎమ్మె సత్యనారాయణ
- సీఎం రేవంత్, ఎమ్మెల్యే శంకర్ డౌన్ డౌన్ అంటూ రోడ్డుపై భారీ నినాదాలు

సి కే న్యూస్ షాద్ నగర్ :జులై 7:షాద్ నగర్ నియోజకవర్గ ప్రజలు ఓట్లు వేసి గెలిపించి ఎమ్మెల్యేను చేస్తే.. ఈ ప్రాంత ప్రయోజనాలను కాపాడాల్సిన షాద్ నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ డంపింగ్ యార్డ్ నిర్మాణం కోసం 50 కోట్ల ముడుపులు స్వీకరించి తమ నెత్తిన చెత్త పోస్తున్నాడని ఇలాంటి ఎమ్మెల్యే ప్రజల పక్షాన నిలబడకుండా మా భూముల జోలికి వస్తే రైతులు ప్రజలు ఎమ్మెల్యే బట్టలూడదీసి రాళ్లతో కొట్టి చంపండి అంటూ పాలమూరు ఎమ్మెల్సీ ఎన్ నవీన్ కుమార్ రెడ్డి సంచలన వ్యాఖ్యలు చేశారు. మంగళవారం రంగారెడ్డి జిల్లా షాద్ నగర్ చౌరస్తాలో జరిగిన సిద్ధాపూర్ డంపింగ్ యార్డ్ ఏర్పాటుకు విరుద్ధంగా ఆందోళన కార్యక్రమానికి ఎమ్మెల్సీ నవీన్ కుమార్ రెడ్డి హాజరయ్యారు. డంపింగ్ యార్డ్ వ్యతిరేక పోరాట కమిటీ చైర్మన్ ఎమ్మె సత్యనారాయణ ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమానికి భారత రాష్ట్ర సమితి నాయకులు హాజరుకాగా భారతీయ జనతా పార్టీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు పాలమూరు విష్ణువర్ధన్ రెడ్డి తదితర అనుచరులు మద్దతు పలికారు. ఈ సందర్భంగా అందరూ కలిసి డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహానికి వినతిపత్రాన్ని సమర్పించారు. కళ్ళుండి చూడలేని నాయకులు ప్రజాప్రతినిధులు అధికారుల భాగోతాలు కళ్ళారా చూడాలని తమ ప్రాంత ప్రయోజనాలను పణంగా పెడుతూ డంపింగ్ యార్డ్ ఏర్పాటు వల్ల రైతులు వ్యవసాయ కూలీలు గిరిజనులు విద్యార్థులు మహిళలు ఆయా గ్రామాల ప్రజలు తీవ్రమైన ఇబ్బందులకు గురయ్యే అవకాశము ఉందని తమను ఈ చెత్త నుండి కాపాడాలని కోరుకుంటూ డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహానికి వినతిపత్రం సమర్పించారు.పాలమూరు ఎమ్మెల్సీ నవీన్ కుమార్ రెడ్డి ఈ ధర్నా సందర్భంగా స్థానిక ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ పై సంచలన వ్యాఖ్యలు చేస్తూ.. డంపింగ్ యార్డ్ ఏర్పాటు కోసం 50 కోట్ల రూపాయలు ముడుపులు అందినట్టు తమ సమాచారం ఉందని ఎమ్మెల్యే ఆయన అనుచరులు ఈ ముడుపులు తీసుకున్నట్టుగా ఆయన మీడియా ముందు మాట్లాడారు. ముడుపులు తీసుకోకపోతే ఎమ్మెల్యే శంకర్ రోడ్డుపైకి వచ్చి తమతోపాటే ఆందోళన చేయాలని సూచించారు. ఎమ్మెల్యే పదవికి రాజీనామా చేయడం మంచిదని ఒకవేళ ఆ పదవి పోతే మళ్ళీ ఎమ్మెల్యే శంకర్ ను గెలిపించే బాధ్యత తమపై ఉంటుందని ఇక్కడ డంపింగ్ యార్డ్ ఆపాలంటే కచ్చితంగా ఎమ్మెల్యే శంకర్ రాజీనామా చేయాలని నవీన్ కుమార్ రెడ్డి డిమాండ్ చేశారు. దమ్ముంటే రాజీనామా చేయాలని మనిషిగా పుడితే మానవజన్మ ఎత్తితే 641 జీవో ఆపాలని పలుమార్లు ఎమ్మెల్సీ నవీన్ రెడ్డి ఆగ్రహంగా మాట్లాడారు.

ఇదే పరిస్థితి కొనసాగితే మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ లను సైతం సిద్ధాపూర్ ఆందోళనకు తీసుకువస్తానని నవీన్ కుమార్ రెడ్డి అన్నారు. షాద్ నగర్ మాజీ ఎమ్మెల్యేలు సంప్రదాయం రాజకీయాలకు దూరంగా ఉండాలని ప్రజలు అష్ట కష్టాలు పడుతుంటే మౌనం వహించడం శ్రేయస్కరం కాదని ఎమ్మెల్సీ నవీన్ రెడ్డి స్థానిక మాజీ ఎమ్మెల్యేలకు అందరికీ విజ్ఞప్తి చేశారు. ప్రజలు ప్రతిపక్షాలు రోడ్లపైకి వచ్చి ఆందోళన చేస్తుంటే మాజీ ఎమ్మెల్యేలు బక్కని నరసింహులు, ప్రతాప్ రెడ్డి, ఇంకా ఇతరులు ఈ సమస్య వైపు కూడా కన్నెత్తి చూడడం లేదని నవీన్ రెడ్డి ప్రశ్నించారు.


రాజకీయాలపై చిత్తశుద్ధి ప్రజలపై ప్రేమ ఉంటే సిద్ధాపూర్ డంపింగ్ యార్డ్ వ్యతిరేక ఆందోళనలో వారు వెంటనే పాల్గొనాలని ఎమ్మెల్సీ కోరారు. నడిచౌరస్తాలో ఎమ్మెల్యేకు సవాల్ విసురుతున్నానని దమ్ముంటే పదవిని వదిలి ఆందోళనకు రావాలని పదవి పోతే గెలిపించే బాధ్యత తమదేనని సవాల్ విసిరారు.

ఈ మండలం నాది ఈ ఊరి బిడ్డను నేను ఉన్నంతవరకు జీవో రానివ్వను చెత్త డంపింగ్ యార్డును ఏర్పాటు కానివ్వను అని ప్రగల్ బాలు పలికిన స్థానిక ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ ప్రజలకు ఇప్పుడు సమాధానం చెప్పాలని నా మండలం అంటివి మరి జీవోలు ఎట్లొచ్చాయని సత్యనారాయణ ప్రశ్నించారు.

641 జీవో రద్దు జరిగే వరకు తమ పోరాటం ఆగదని హెచ్చరించారు. సీనియర్ నేత మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ వంకాయల నారాయణరెడ్డి మాట్లాడుతూ.. ఇది అంతం కాదని ఇప్పుడే ఆరంభమైందని భవిష్యత్తులో న్యాయం జరగకపోతే మరో తెలంగాణ ఉద్యమం చవిచూడక తప్పదని నారాయణరెడ్డి హెచ్చరించారు. మంచి ఎమ్మెల్యే అయితే ప్రజలు నిన్ను గుండెల్లో పెట్టుకొని చూసుకుంటారు చెత్త తీసుకొచ్చి మా నెత్తి పైన పెడితే నిన్ను కచ్చితంగా చెత్త ఎమ్మెల్యేని అంటారని నువ్వు మంచి ఎమ్మెల్యేగా మిగులుతావో లేక చెత్త ఎమ్మెల్యేగా మిగులుతావు నువ్వే నిర్ణయించుకో అంటూ భారతీయ జనతా పార్టీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు పాలమూరు విష్ణువర్ధన్ రెడ్డి వ్యాఖ్యానించారు. షాద్ నగర్ చౌరస్తాలో జరిగిన ఆందోళనలో ఆయన మాట్లాడుతూ 641 జిఓ ప్రభుత్వం పథకం ప్రకారం ఇచ్చిందని స్థానిక ఎమ్మెల్యే శంకర్ దానిని అడ్డుకోలేదని స్పష్టం చేశారు. చరిత్రలో చరిత్ర హీనులుగా మిగలకూడదని మంచి పనులు చేస్తే ప్రజలు హర్షిస్తారని జోకర్ బ్రోకర్ ఎమ్మెల్యేగా మిగిలితే తనకే నష్టమని తీవ్ర పదజాలాలతో వ్యాఖ్యలు చేశారు. ఈ ధర్నా కార్యక్రమం సందర్భంగా వాహనాలు ఎక్కడికక్కడ నిలిచిపోయాయి 40 నిమిషాలకు పైగా సాగిన ఈ ధర్నా కార్యక్రమంలో మాజీ మున్సిపల్ చైర్మన్ నరేందర్, కడంపల్లి శ్రీనివాస్ గౌడ్, దేవేందర్ యాదవ్, కోస్గి శ్రీనివాస్, కౌన్సిలర్ నందారం అశోక్ యాదవ్, యుగంధర్,
రామకృష్ణ, దినేష్ సాగర్, శివా చారి, మధుసూదన్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు..

## ఈ గురుకులంలో అవస్థలకు అధికారులు ప్రజా ప్రతినిధులు చాలా కాలం నుండి మౌనం ఎందుకు?

- తలుపులు లేని మరుదు దొడ్లు మలమూత్ర విసర్జనతో నిండి కంపు కొడుతున్న బాత్రూములు
- గురుకుల పేద విద్యార్థుల కష్టాల ముగింపు ఎపుడు.
- కొందుర్గ్ గురుకుల పాఠశాలలో మరి అద్వాన స్థితిలో బాత్రూమ్ లు
- విద్యార్థులుకు ప్రభుత్వం సకల సౌకర్యాలు కల్పిస్తున్న ఆది స్కేత్ర స్థాయిలో మాత్రం శూన్యం..








సి కే న్యూస్ షాద్ నగర్ :జులై 7:షాద్ నగర్ నియోజకవర్గం కొందుర్గ్ మండల కేంద్రంలో నీ స్థానిక గురుకుల పాఠశాల లో నేడు ప్రజా సంఘాల ఆధ్వర్యంలో మరియు కొందుర్గ మండల మాదిగ దండోరా అధ్యక్షులు అనేగాళ్ల ఆనంద్ మాదిగ ఆధ్వర్యంలో గురుకులం లో ప్రత్యేకంగా కలియ తిరగటం. జరిగింది భవనంలోని నాలుగు అంతస్తులలో గల పారిశుధ్య పరిస్థితులు చాలా అధ్వానంగా పూర్తిగా చిన్న బిన్నమైన పరిస్థితులలో బాత్రూంలో పూర్తిగా మళ్ళంతో నిండిపోయిన స్థితిలో మల మూత్ర విసర్జనలో కూరుకుపోయి ఉనాయి అవి నిరుపయిగనగా తయారయ్యాయని అసలు పూర్తిగా పనిచేయటం లేదని విద్యార్థులు తెలిపారు. స్వయాన అక్కడికి వెళ్లి చూడగా అవి చాలా దుర్గంధ స్థితిలో నిండి కంపు కొడుతూ దుర్బంధ భరితంగా ఉన్నాయి పూర్తిగా నిండిన విసర్జన శాలలు మలం మరియు మూత్రాలతో నిరుపయోగ స్థితిలో ఉనాయి.ఇక్కడ ఇంత దీన మరియు దుర్గంధ స్థితిలో ఉన్నా ఈ ప్రభుత్వ. అధికారి మాత్రం ఏ ప్రజా ప్రతినిధి శ్కేత్ర స్థాయిలో పరిశీలించకపోవటం.చాలా. అనుమానాలకు ఆద్యం పోస్తోంది.ఈసందర్భంగా మాదిగ రిజర్వేషన్ పోరాట సమితి కొందుర్గ్ మండల అధ్యక్షులు అనేగాళ్ల ఆనంద్ మాదిగ మాట్లాడుతూ వసతి సౌకర్యాలకు విద్యార్థులకు. సరిగ్గా లేవని విద్యార్థులు మాల మూత్ర విసర్జన దుర్గంధాలతో విద్యార్థుల ఆరోగ్యం దెబ్బతిని చదువు అంటేనే. విసుగు చెందే పరిస్థితికి వచ్చిందని అన్నారు.ఇది ఇలానే కొనసాగితే గురుకులం పరిస్థితిని జిల్లా కలెక్టర్ గారి దృష్టికి తీసుకెళ్తామని విద్యార్థులకు మెరుగైన సౌకర్యకయాలుఅందించకపోతే విద్యార్థులకు అండగా రాజీలేని పోరాటం చేస్తానని ఆయన తెలిపారు.ఈకార్యక్రమంలో మాదిగ దండోరా నాయకులు మండల అధ్యక్షులు అనేగాళ్ల ఆనంద్ మాదిగ బైరశీపల్లీ గ్రామ కమిటీ అధ్యక్షులు చిన్న బొక్కి చిన్న. చంద్రయ్య.మహాదేవపూర్ రామకృష్ణ వెంకిర్యాల వెంకటేష్ రవి ఆగిర్యాల.చెన్నయ్య ఎంకేపల్లి దర్శన్ రమేష్ వెంకటయ్య రాములు జంగయ్య ఇంకా వివిధ గ్రామాల విద్యార్థుల తల్లి దండ్రులు పాల్గొన్నారు..

## హాక రైతు సేవా సెంటర్ ను ప్రారంభించిన ఎమ్మెల్యే గారు.....



సి కె న్యూస్ ప్రతినిధి గద్వాల :ఈరోజు గద్వాల నియోజకవర్గంలో మల్దకల్ మండలం పరిధిలో విఠలాపురం లిహక ఫార్మర్ సర్వీస్ రైతు సేవా కేంద్రం నులిఎమ్మెల్యే శ్రీ బండ్లకృష్ణమోహన్ రెడ్డి గారు రిబ్బన్ కటింగ్ చేసి ప్రారంభించడం జరిగింది.
ఎమ్మెల్యే గారికి షాప్ యజమాని శాలువా కప్పి ఘనంగా సత్కరించారు...
ఎమ్మెల్యే గారి చేతుల మీదుగా రైతులకు ఫర్టిలైజర్ అందజేశారు ...
ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ రాజారెడ్డి, మాజీ జెడ్పిటిసి ప్రభాకర్ రెడ్డి, జిల్లా సీనియర్ నాయకులు రమేష్ నాయుడు, మాజీ సర్పంచ్ పురుషోత్తం రెడ్డి, మాజీ ఎంపీటీసీ గోపాల్ రెడ్డి నాయకులు సత్య రెడ్డి, వెంకటేశ్వర రెడ్డి, మధు నాయకి, సుధాకర్ గౌడ్, వెంకటేశ్వర్ రెడ్డి, బాబు రెడ్డి, తిమ్మరాజు, నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి గారిపర్యటన సందర్భంగా సభ ఏర్పాట్లను పరిశీలించిన గద్వాల డిఎస్పి మొగులయ్య గారు



సి కె న్యూస్ ప్రతినిధి గద్వాల :ధరూర్ మండల పరిధిలోని ర్యాలంపాడు నూతన ఆర్ అండ్ ఆర్ సెంటర్లో ఇందిరమ్మ ఇండ్ల ప్రారంభోత్సవానికి విచ్చేయుచున్న రెవిన్యూ సంబంధాల శాఖ మాత్యులు పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి గారి పర్యటన సందర్భంగా గద్వాల డిఎస్పి మొగిలయ్య గారు స్థానిక ధరూర్ మాజీ వైస్ ఎంపీపీ సుదర్శన్ రెడ్డి గారితో కలిసి ఏర్పాట్లను పరిశీలించారు
ఈ కార్యక్రమం లో సర్పంచ్, వెంకట్రామ్ రెడ్డి, సత్య రెడ్డి మాజీ ఎంపీటీసీ బీమ్ రెడ్డి, యూత్ కాంగ్రెస్ జిల్లా ఉపాధ్యక్షులు చిట్టెం పురుషోత్తం రెడ్డి,మాజీ సర్పంచ్లు పోలీస్ అధికారులు గ్రామస్థులు, నాయకులు తదితరులు పాల్గొన్నారు

## 2లక్ష 50 వేలు రూపాయల ఎల్ఓసీ లెటర్ ను అందజేసిన ఎమ్మెల్యే గారు



సి కె న్యూస్ ప్రతినిధి గద్వాల :
ఈరోజు గద్వాల జిల్లా కేంద్రంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం నందు మల్దకల్ మండలం ఎల్కూర్ గ్రామానికి చెందిన గణేష్ ం/శీ టి. అరవింద్ మెరుగైన వైద్య చికిత్స నిమిత్తం ముఖ్యమంత్రి సహాయ నిధి నుండి మంజూరు అయిన 2లక్ష 50 వేలు రూపాయల ఎల్ఓసీ లెటర్ ను లిగద్వాల ఎమ్మెల్యే శ్రీ బండ్ల కృష్ణ మోహన్ రెడ్డి గారి చేతుల మీదుగా అందజేయడం జరిగినది.
ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ రాజారెడ్డి, మాజీ జెడ్పిటిసి ప్రభాకర్ రెడ్డి, నాయకులు ఆంజనేయులు, శ్రీనివాసరెడ్డి, వెంకటేశ్వర్ రెడ్డి, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు

## జిల్లా నుంచి తరలి వెళ్లిన జూజు కాలేజీ వెంటనే వెనక్కి తీసుకురావాలి



**అయిజ 07-07-2026**

**బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు ఎస్ రామచంద్రారెడ్డి ధ్వజం**

సి కె న్యూస్ ప్రతినిధి గద్వాల :తెలంగాణ రాష్ట్రంలో 33 జిల్లాలలో ఉన్న జూజు కాలేజీలు అన్ని జిల్లాల్లో ఉన్నాయి కానీ జోగులాంబ గద్వాల జిల్లా అలంపూర్ నియోజకవర్గం ఇటిక్యాలలో ఉన్నటువంటి సిఓఈ కాలేజీ గతంలో ఉండేది?? మరి ఇప్పుడు ఆ కాలేజీని వేరే ప్రాంతానికి తరలించడం జరిగినది తరలించడానికి గల కారణాలు ఏమిటి గత పాలకుల నిర్లక్ష్యమా ఇప్పుడున్నటువంటి ప్రభుత్వం కాంగ్రెస్ నిర్లక్ష్యమా కానీ ఈ జోగులాంబ జిల్లాలో ఉన్నటువంటి పేద రైతు విద్యార్థులు నాణ్యమైన విద్యకు దూరమవుతున్నారు ఈ సి ఓ ఈ కాలేజీ ఉండడం వలన పేద విద్యార్థులకు ఎంసెట్ ,నీట్ మరియు పై చదువులకు మంచి విద్య అందించేది?? ఈరోజు మరి అటువంటి కాలేజీ ఈ జోగులాంబ జిల్లాలో సిఓఈ ఎందుకు మూసివేయడం జరిగినది దానికి గల కారణాలు ఏమిటి ఈ రాష్ట్ర కాంగ్రెస్ ప్రభుత్వం దానిపైన ఆలోచన చేసి కచ్చితంగా ఈ జోగులాంబ జిల్లాలో గతంలో ఉన్నటువంటి ఇటిక్యాల మండలం కొత్తదేవరపల్లి గ్రామ సమీపాన ఉన్న?? సి ఓ ఈ కాలేజీని వెంటనే వెనక్కి తీసుకొని రావాలి భారతదేశంలోని వెనుకబడినటువంటి మండలాలు ఈ జిల్లాలో ఉన్నాయి మరి అటువంటి జిల్లాలో ఇటువంటి మంచి జూజు కాలేజీని మూసివేయడం చాలా దురదృష్టకరం కార్పొరేట్ కాలేజీలలో లక్షలకు లక్షలు పెట్టి పేద విద్యార్థులు విద్యను అభ్యసించలేరు?? మరి అటువంటి పేద విద్యార్థులను ఈ కాంగ్రెస్ ప్రభుత్వం దృష్టిలో పెట్టుకొని వెంటనే గతంలో ఉన్నటువంటి కాలేజీని వెనక్కి తీసుకొని రావాలి లేనిపక్షంలో భారతీయ జనతా పార్టీ ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున ఉద్యమాలు చేస్తామని ఈ కార్యక్రమం ద్వారా తెలియజేయడం జరిగింది ఈ కార్యక్రమంలో బిజెపి అయిజ మండల అధ్యక్షులు గోపాలకృష్ణ పట్టణ అధ్యక్షులు నరసింహ పట్టణ ఉపాధ్యక్షులు లక్ష్మణ్ గౌడ్, భీమన్న శ్రీకాంత్ మరియు తదితరులు పాల్గొన్నారు...

## ఉప ముఖ్యమంత్రి మల్లు బట్టి విక్రమార్క ఆదేశాల మేరకు (సర్) కార్యక్రమాన్ని పరిశీలించిన కాంగ్రెస్ పార్టీ సర్ మధిర నియోజకవర్గ ఇంచార్జ్ మల్లెల అజయ్, మరియు మండల ఇంచార్జ్ తిరుపతి యాదయ్య, కాంగ్రెస్ నాయకులు.

సి కే న్యూస్ చింతకాని ప్రతినిధి.చింతకాని మండలాల్లోని నాగులవంచ, చింతకాని పొద్దుటూరు జగన్నాధపురం గ్రామాల్లోని సర్ కార్యక్రమాన్ని కాంగ్రెస్ పార్టీ (సర్ )మధిర నియోజకవర్గ ఇంచార్జ్ మల్లెల అజయ్, మరియు మండల ఇంచార్జ్ తిరుపతి యాదయ్య, పరిశీలించారు. వారు మాట్లాడుతూ సర్ కార్యక్రమం లో జుఅబఎవతీఫ్ఙశీఅ ఖీశీతీఎ నింపే విధానాన్ని క్షుణ్ణంగా తెలుసుకోవాలని, ప్రతి కార్యకర్త సర్ పట్ల జాగ్రత్త ఉండాలని, ఎక్కడా కూడా ఓటర్ల జాబితాలో ఓట్లు పోకుండా ఉండే విధంగా చూడాలి అని అన్నారు. ప్రతి ఒక్కరూ బూత్ ఏజెంట్లు జాగ్రత్తగా ఉండి ఓటర్ల తో ఫామ్ నింపించాలి అని తెలిపారు.లి
ఈ కార్యక్రమంలో... మత్కేపల్లి మార్కెట్ కమిటీ డైరెక్టర్



బందెల నాగార్జున, గ్రామ బి ఎల్ వో చామర్తి కృష్ణమాచారి,ఎస్ ఐ ఆర్ సూపర్వైజర్ వంగూరి రమేష్,కాంగ్రెస్ నాయకులు తాళ్లూరి రమేష్,తదితరులు పాల్గొన్నారు

# చిరునవ్వుకు చిరునామా ఇందిరమ్మ ఇల్లు

**గృహప్రవేశ కార్యక్రమంలో పాల్గొన్న చింతకాని సర్పంచ్ కిలారు మనోహర్ బాబు.**

సి కే న్యూస్ చింతకాని ప్రతినిధి.చింతకాని మండల కేంద్రంలో గఫూర్ -ఫాతిమా దంపతుల ఇందిరమ్మ ఇల్లు గృహప్రవేశ కల నెరవేరింది.
కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన నూతన ఇందిరమ్మ ఇంటికి గృహప్రవేశం చేసి రిబ్బన్ కత్తిరించడం జరిగింది
బాల్యం నుండి పూరిగుడిసెలో గడిపిన మాకు ఇందిరమ్మ పథకం ద్వారా ఇల్లు నిర్మించుకోవడానికి సహకరించిన సర్పంచ్ కిలారు మనోహర్ బాబు కి మంజూరు చేసిన మంత్రివర్యులు బట్టి విక్రమార్కకి ప్రభుత్వానికి కుటుంబ సభ్యులు కృతజ్ఞతలు తెలపడం జరిగింది.ఈ కార్యక్రమంలో చింతకాని వార్డు మెంబర్లు కిలారు బాబురావు, మరియు కాంగ్రెస్ నాయకులు కోలా నాగేశ్వరవు, మండల ముస్లిం సంఘ అధ్యక్షులు షేక్ జానిమియా తదితరులు పాల్గొన్నారు.





# ఘనంగా ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపన అధ్యక్షుడు మందకృష్ణ మాదిగ జన్మదిన వేడుకలు..

**సి కే న్యూస్ చింతకాని ప్రతినిధి.** చింతకాని మండలం కోడుమూరు గ్రామంలో వీ౹రూా ఆవిర్భావ వేడుకలు మరియు మంద కృష్ణ మాదిగగారి జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించడం జరిగింది... ముందుగా నారపోగు చిన్నప్ప ఎమ్మార్పీఎస్ జెండా ఆవిష్కరణ చేసి కృష్ణ అన్న 32 సంవత్సరాలుగా వర్గీకరణ పోరాటం చేసి ఏ బి సి వర్గీకరణ సాధించారు ఆయన చేసిన అద్భుత పోరాటానికి మాదిగ జాతి ప్రజలు ఎప్పుడు కృతజ్ఞతలు అయి ఉంటారని అన్నారు....అనంతరం కేక్ కటింగ్ కుక్కల శ్రీకాంత్ నారపోగు నాగార్జున నీరుడు గోవిందరావు చేయడం జరిగింది... ఈ కార్యక్రమం లో సిపిఐ గ్రామ శాఖ అధ్యక్షులు పాతురి వెంకటయ్య, గ్రామ కార్యదర్శి చంద్రకాని, నీరుడు నాగేష్, పరుశురాం చిన్నబాయి,నారపోగు శ్రీను, జయరాజు, ముత్తయ్య,వెంకటరత్నం, చిలుకూరి శ్రీను,అశోక్, కుక్కల శ్రీకాంత్,నాగరాజు,కొండలరావు మాజీ ఎంపీటీసీ నారపోగు




నాగర్జున ,అశోక్ కృష్ణ అన్నపూర్ణ తిరులమ్మ నాగమ్మ తదితరులు పాలుగోన్నారు

# హక ఫార్మర్ సర్విస్ రైతు సేవా సెంటర్ ను ప్రారంభించిన ఎమ్మెల్యే గారు.....



**సి కె న్యూస్ ప్రతినిధి గద్వాల :** ఈరోజు గద్వాల నియోజకవర్గంలో గద్వాల మండల అనంతపురం సేజ్ నందు లిహక ఫార్మర్ సర్విస్ రైతు సేవా కేంద్రం నులిఎమ్మెల్యే శ్రీ బండ్లకృష్ణమోహన్ రెడ్డి గారు రిబ్బన్ కటింగ్ చేసి ప్రారంభించడం జరిగింది.
ఎమ్మెల్యే గారికి షాప్ యజమాని శాలువా కప్పి ఘనంగా సత్కరించారు...
ఎమ్మెల్యే గారి చేతుల మీదుగా రైతులకు ఫర్టిలైజర్ అందజేశారు ...
ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ రాజారెడ్డి, మాజీ జెడ్పిటిసి ప్రభాకర్ రెడ్డి, జిల్లా సీనియర్ నాయకులు రమేష్ నాయుడు, నాయకులు నరసింహారెడ్డి, రాంబాబు గౌడ్, కృష్ణారెడ్డి, వెంకటేశ్వర రెడ్డి, నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## బూడిదపాడు శ్రీ దివ్యచేనేత సహకార సంఘం సొసైటీ ఏకగ్రీవంగా ఎన్నికైన అధ్యక్షుని సన్మానించిన ఎమ్మెల్యే గారు.



**సి కె న్యూస్ ప్రతినిధి గద్వాల :** ఈరోజు గద్వాల జిల్లా కేంద్రంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం నందు బూడిదపాడు శ్రీ దివ్య మహిళా చేనేత సంఘం సొసైటీ అధ్యక్షుడిగా ఏకగ్రీవంగా ఎన్నికైన కొంకతి ఆంజనేయులు గారిని లిగద్వాల ఎమ్మెల్యే శ్రీ బండ్ల కృష్ణమోహన్ రెడ్డి గారు లి శాలువా కప్పి పుష్పగుచ్చం ఇచ్చి ఘనంగా సత్కరించారు....
ఈ కార్యక్రమంలో కౌన్సిలర్ రామలింగేశ్వర కాంప్లే, డైరెక్టర్స్ పులిపాటి ఆంజనేయులు పులిపాటి రంగన్న, నాయకులు మేడం రామకృష్ణ చిన్ని నాగరాజు, పగడాకుల వీరన్న తదితరులు పాల్గొన్నారు.

## చింతకాని మండలం రామకృష్ణాపురం గ్రామంలో ఎమ్మార్పీఎస్ ఆవిర్భావ వేడుకలు







**సి కే న్యూస్ చింతకాని ప్రతినిధి.** జిల్లా ప్రధాన కార్యదర్శి పగిడిపల్లి రవీంద్ర మాదిగమరియు మండల నాయకులు చిర్రా ఉపేందర్ చాట్ల రాజేష్ ఏర్పుల హరికృష్ణ కుక్కల దిలీప్ గంధం జగజ్జీవన్ రావు కట్ట వెంకటేశ్వర్లు జాన్ రాజ్ ఆధ్వర్యంలో
మండలంలో మొత్తం 20 గ్రామాల్లో కృష్ణ మా దగ్గర పుట్టినరోజును ఎమ్మార్పీఎస్ ఆవిర్భావ దినోత్సవం ఘనంగా నిర్వహించడం జరిగింది ఈ కార్యక్రమంలో మండల నాయకులు ఉపేంద్ర హరికృష్ణ రాజేష్ శ్రీకాంత్ ప్రవీణ్ శంకర్
జాన్ రాజ్ మధు లవ కుమార్ అబ్రహం విజయ్ శ్రీనాథ్ రాంబాబు పుల్లారావు కిషోర్ తదితర నాయకులు గ్రామ అధ్యక్షులు కార్యదర్శులు గౌరవ అధ్యక్షులు అధికార ప్రతినిధులుపెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## చింతకాని. మండల అన్ని గ్రామాల్లో ఎమ్మార్పీఎస్ ఆవిర్భావ దినోత్సవాలుఘనంగా జరిగింది



**సి కే న్యూస్ చింతకాని ప్రతినిధి.** చింతకాని మండలంలో రామకృష్ణాపురం కొత్త కాలనీ, బొప్పారం, అనంతసాగర్, పాత కాలనీ, నామవరం, తిర్లాపురం, సీతంపేట, నాగులవంచ, కోమట్ల గూడెం, నాగలవంచ రైల్వే కాలనీ, పొద్దుటూరు, నాగిలిగొండ, చింతకాని, లచ్చగూడెం, నేరడ, వందనం, కొదమూరు గ్రామాలలో కృష్ణ మాదిగ పుట్టినరోజును, ఎమ్మార్పీఎస్ ఆవిర్భావ దినోత్సవాలను ఘనంగా నిర్వహించడం జరిగింది.

# పారిశుద్ధ్య నిర్వహణలో ప్రభుత్వ వైఫల్యం

● మాజీ మంత్రి పువ్వాడ అజయ్ కుమార్



**సి కే న్యూస్ ప్రతినిధి** ఖమ్మం వ్యాప్తంగా పారిశుద్ధ్య నిర్వహణలో ప్రభుత్వం విఫలమైందని మాజీ మంత్రి పువ్వాడ అజయ్ కుమార్ అన్నారు. ప్రజల ఆరోగ్యాన్ని దృష్టిలో ఉంచుకొని ప్రభుత్వం తక్షణమే సమగ్ర ప్రణాళిక రూపొందించి పారిశుద్ధ్య సమస్యలను యుద్ధ ప్రాతిపదికన పరిష్కరించాలని డిమాండ్ చేశారు. వర్షాకాలం దృష్ట్యా ఖమ్మాన్ని పరిశుభ్రంగా ఆరోగ్యవంతంగా ఉంచేందుకు పటిష్టమైన చర్యలు చేపట్టాలని ప్రభుత్వానికి మాజీ మంత్రి పువ్వాడ అజయ్ కుమార్ సూచించారు. పారిశుద్ధ్యం లోపించడం అపరిశుభ్రత కారణంగా ప్రజలు ఇబ్బందులు పడుతున్నారని ప్రతిచోటా చెత్త పేరుకుపోవడం, మురుగు కాలువలు శుభ్రం చేయకపోవడంతో దుర్భర పరిస్థితులు నెలకొన్నాయని పువ్వాడ ఆందోళన వ్యక్తంచేశారు.

## ఇందిరమ్మ ఇంటి గృహప్రవేశంలో పాల్గొన్న: కూరపాటి కిషోర్.



**సి కే న్యూస్ చింతకాని ప్రతినిధి.** చింతకాని ప్రొద్దుటూరు గ్రామలోని రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా అమలు చేస్తున్న ఇందిరమ్మ ఇల్లు పథకం ద్వారా సొంతింటి కల నెరవేరిందని మండల కాంగ్రెస్ పార్టీ అధికార ప్రతినిధి కూరపాటి కిషోర్ అన్నారు. మండలంలోని ప్రొద్దుటూరు గ్రామానికి చెందిన ఇందిరమ్మ ఇంటి లబ్ధిదారులు తుడుం అప్పయ్య--నాగమణి దంపతుల నూతన గృహప్రవేశ కార్యక్రమం సోమవారం ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన కూరపాటి కిషోర్ మాట్లాడుతూ, పేదలకు గౌరవప్రదమైన జీవితం కల్పించాలనే లక్ష్యంతో ముఖ్యమంత్రి ఎ. రేవంత్ రెడ్డి నాయకత్వంలోని కాంగ్రెస్ ప్రభుత్వం ఇందిరమ్మ గృహాల పథకాన్ని విజయవంతంగా అమలు చేస్తోందన్నారు. ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క ప్రత్యేక చొరవతో అర్హులైన నిరుపేదలకు ఇళ్ల నిర్మాణం వేగంగా జరుగుతోందని పేర్కొన్నారు. ప్రతి పేద కుటుంబం సొంతింటిలో ఆనందంగా జీవించాలన్నదే ప్రభుత్వ సంకల్పమని అన్నారు.
నూతన గృహంలో అడుగుపెట్టిన అప్పయ్య--నాగమణి దంపతులు రాష్ట్ర ప్రభుత్వానికి ఉప ముఖ్యమంత్రి మొదలుపెట్టి విక్రమార్కకి ప్రత్యేకమైన కృతజ్ఞతలు తెలిపారులి
ఈ కార్యక్రమంలో గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు పిన్నం బ్రహ్మాచారి, చర్చి పాస్టర్ విజయకుమార్, బత్తుల తిరుమలేశు, కుటుంబ సభ్యులు, బంధుమిత్రులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

## జన్మదిన వేడుకల్లో పాల్గొన్న బిఆర్ఎస్ పార్టీ ఇంచార్జి

బాసు హనుమంతు నాయుడు గారు

**సి కె న్యూస్ ప్రతినిధి గద్వాల :** ఈరోజు కర్ణాటక రాష్ట్రం రాయచూరు జిల్లా కేంద్రంలో బోయిలగూడెం గ్రామ వాస్తవ్యులు జంగం జగదీష్ గారి కుమార్తె మొదటి జన్మదిన వేడుకల్లో పాల్గొని, చిన్నారుని ఆశీర్వదించి,జన్మదిన శు భాకాంక్షలు తెలిపారు.....
అనంతరం, సుల్తాన్ పూర్ పీఠాధిపతి,ఉడంగల్ పీఠాధిపతి స్వామి వార్ల ఆశీస్సులు తీసుకున్న బాసు హనుమంతు నాయుడు గారు శాలువాతో సత్కరించి,ఆశీర్వదించారు....
ఈ కార్యక్రమంలో జంగం వెంకటేష్,బోయలగూడెం నాగరాజు,వెంకటేష్ నాయుడు,శ్రీరాములు,జంగం తారా



స్వామి,రాము,రవి నాయక్, నర్సింలు, హరికృష్ణ,వీరేష్,మరియు తదితరులు పాల్గొన్నారు....

# రామసముద్రం చెరువు మరమ్మతులకు వేగం

**పనులు త్వరితగతిన పూర్తి చేయాలని అధికారులకు ఎమ్మెల్యే యశస్విని రెడ్డి ఆదేశం**

**తొర్రూరు సి కే న్యూస్ ప్రతినిధి పల్లె దేవేందర్ గౌడ్ :** పాలకుర్తి నియోజకవర్గంలోని తొర్రూరు మండలం గుర్తూరు గ్రామ పరిధిలో ఉన్న రామసముద్రం చెరువు మరమ్మత్తు పనులను ఎమ్మెల్యే మామిడాల యశస్విని రెడ్డి మంగళవారం పరిశీలించారు. చెరువులోని మత్తడి గండి, చెరువు కట్టతో పాటు నాలుగు తూముల పరిస్థితిని క్షుణ్ణంగా పరిశీలించి, సంబంధిత అధికారులతో ఫోన్‌లో మాట్లాడి మరమ్మత్తు పనులను వేగవంతం చేయాలని ఆదేశించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ...గుర్తూరు--సోమారం గ్రామాల పరిధిలోని సుమారు 1,600 ఎకరాల ఆయకట్టుకు రామసముద్రం చెరువు ప్రధాన ఆధారమని తెలిపారు. చెరువులో ఏర్పడిన మత్తడి గండి, దెబ్బతిన్న చెరువు కట్ట, మరమ్మత్తులు అవసరమైన తూములను అత్యవసరంగా పునరుద్ధరించాల్సిన అవసరం ఉందన్నారు. మత్తడి గండిని వెంటనే పూడ్చడంతో పాటు చెరువు కట్టను బలోపేతం చేసి, నాలుగు తూముల మరమ్మత్తులకు అవసరమైన నిధులను త్వరలోనే మంజూరు చేసి పనులు ప్రారంభించాలని సంబంధిత శాఖ అధికారులకు సూచించినట్లు తెలిపారు. రాబోయే సాగు సీజన్‌కు ముందే పనులు పూర్తి చేసి చెరువును పూర్తిస్థాయిలో వినియోగానికి సిద్ధం చేయాలని ఆదేశించారు. మరమ్మత్తు పనులు పూర్తయితే గుర్తూరు, సోమారం గ్రామాల రైతులకు సాగునీటి సమస్యలు తగ్గి, సుమారు 1,600 ఎకరాల ఆయకట్టుకు నీటి అందుబాటు మెరుగుపడి వ్యవసాయ ఉత్పాదకత పెరుగుతుందని ఎమ్మెల్యే పేర్కొన్నారు. రైతుల సంక్షేమం, వ్యవసాయాభివృద్ధికి ప్రభుత్వం ప్రాధాన్యత ఇస్తోందని, సాగునీటి వనరుల పరిరక్షణకు కట్టుబడి ఉందని చెప్పారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షుడు రవీంద్రాచారి, సర్పంచ్ విసంపల్లి కవిత బాలకృష్ణ, తొర్రూరు పట్టణ అధ్యక్షుడు ముద్దసాని సురేష్, ప్రజాప్రతినిధులు, కాంగ్రెస్ నాయకులు, రైతులు, గ్రామస్థులు పాల్గొన్నారు.



# రిసెప్షన్ వేడుకకు హాజరైన బిఆర్ఎస్ పార్టీ ఇంచార్జి

బాసు హనుమంతు నాయుడు గారు



**సి కె న్యూస్ ప్రతినిధి గద్వాల**
ఈరోజు గద్వాల నియోజకవర్గం గట్టు మండలం గొర్లఖాన్ దొడ్డి గ్రామంలో జరిగిన రిసెప్షన్ వేడుకకు హాజరై, నూతన వధూవరులను అక్షింతలు వేసి ఆశీర్వదించి హార్దిక శు భాకాంక్షలు తెలిపారు....
వీరి వెంట,వెంకటేష్ నాయుడు, పరమేష్, శ్రీరాములు,రాము,తిమ్మప్ప, రాముడు, నరసింహులు, వీరేష్, భాస్కర్,చిన్న హనుమంతు, కృష్ణ, మోహన్, భీమేష్, ఆంజనేయులు,నాగేష్,మరియు తదితరులు ఉన్నారు...ం


## బచ్చు భద్రమ్మకు ఘన నివాళి.

● నివాళులర్పించిన చింతకాని మాజీ సాగు నీటి సంఘం అధ్యక్షులు జగన్ మోహన్ రావు



**సి కే న్యూస్ చింతకాని ప్రతినిధి.** చింతకాని గ్రామంలో బచ్చు భద్రంమ్మ ఆనారోగ్య కారణంతో మరణించడం వారి పార్థివ దేహాన్ని సందర్శించి వారి కుటుంబ సభ్యులకు ధైర్యం చెప్పి పూలమాలతో భద్రమ్మ కు ఘన నివాళులు అర్పించిన మాజీ సాగునీటి సంఘం అధ్యక్షులు కిలారు జగన్మోహన్రావు.
ఈ కార్యక్రమంలో గ్రామ వార్డు మెంబర్ కిలారు బాబురావు,షేక్ జానిమియా,కోలా నాగేశ్వరావు,జక్కి వీరబాబు, పానకాల బుచ్చయ్య తదితరులు పాల్గొన్నారు

## చింతకాని గ్రామంలో ఆడప కోటేశ్వరరావు వీరనారాయణమ్మ దంపతులు ఇందిరమ్మ ఇల్లు నిర్మించుకొని గృహప్రవేశం



**సి కే న్యూస్ చింతకాని ప్రతినిధి.** అనంతరం నోములు నోచుకోవడం జరిగింది ఈ యొక్క కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా విచ్చేసిన
చింతకాని గ్రామం మాజీ సర్పంచ్ మరియు ఖమ్మం జిల్లా మాజీ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ మడుపల్లి భాస్కర్ గౌడ్ శ్రీ చెన్నకేశవ స్వామి ఆలయ కమిటీ చైర్మన్ ఎండపల్లి శ్రీనివాసరావు ఆలయ కమిటీ ధర్మకర్తలు పెద్ద గౌండ్ల వెంకటనారాయణ బండి తిరపయ్య తూము బిక్షం అలాగే ఎస్.కె దస్తగిరి తూము భాను ప్రసాద్ మేకనబోయిన ఉపేందర్ టిఆర్ఎస్ నాయకులు ఆడుప పరుశురాం తదితరులు పాల్గొనడం జరిగింది